ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY





ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు స్వీట్లు తినిపిస్తున్న తండ్రి అప్పారావు



నిమ్మకాయల చినరాజప్ప, పెద్దాపురం | వేగుళ్ల జోగేశ్వరరావు, మండపేట | జ్యోతుల నెహ్రూ, జగ్గంపేట | బండారు సత్యానందరావు, కొత్తపేట | నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి | దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు), ముమ్మిడివరం | పంతం నానాజీ, కాకినాడ రూరల్ | ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజమహేంద్రవరం సిటీ | బత్తుల బలరామకృష్ణ, రాజానగరం | యనమల దివ్య, తుని | మహాసేన రాజేష్, గన్నవరం

తొలి జాబితాలో ముగ్గురు

- రాజమహేంద్రవరం రూరల్ విషయంలో పీటముడి
- గోరంట్ల, దుర్గేష్ ఇద్దరికీ సీట్లిస్తామన్న చంద్రబాబు

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

టీడీపీ-జనసేన తొలి ఉమ్మడి జాబితాలో అనుకున్నవిధంగానే జిల్లాకు చోటు దక్కింది. జిల్లా ఏడు అసెంబ్లీ స్థానాలు ఉండగా, టీడీపీ నుంచి రాజమహేంద్రవరం సిటీ నుంచి ఆదిరెడ్డి వాసు, అనపర్తి నుంచి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఉమ్మడి అభ్యర్థులుగా ఖరారయ్యారు.రాజానగరం నుంచి బత్తుల బలరామకృష్ణ జనసేన అభ్యర్థిగా ఖరారయ్యారు.దీంతో జిల్లాలో అభ్యర్థుల విషయంలో కొంత టెన్షన్ తగ్గినట్టు అయింది. టీడీపీ , జనసేన నుంచి వీరికి పూర్తి మద్దతు లభించింది. టీడీపీ అధినేత నారాచంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కలిసి ప్రకటించిన తొలి ఉమ్మడి అభ్యర్థులకు జిల్లాలో రెండు పార్టీల నుంచి స్వాగతం లభించింది. ఇంకా జిల్లాలో రాజమహేంద్రవరం రూరల్, కొవ్వూరు, గోపాలపురం, నిడదవోలు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ఇందులో మరొకటి కచ్చితంగా జనసేనకు లభించే అవకాశం ఉంది. మిగతా మూడు చోట్ల టీడీపీ అభ్యర్థులే ఉంటారు.

గోరంట్ల, దుర్గేష్ ఇద్దరికీ పోటీ చేసే అవకాశం

రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలో అభ్యర్థుల కేటాయింపు పెద్ద పీటముడిగా ఉంది. టీడీపీ-జనసేన అధినేతలిద్దరికీ సవాల్‌గా మారింది. ఇక్కడ నుంచి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సిట్టింగ్‌ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి తిరిగి పోటీ చేస్తానని చెబుతున్న సంగతి తెలిసిందే. దీనికి కూడా ఓ కారణం ఉంది.గతంలో టీడీపీ అధినేత చంద్రబాబు సిట్టింగ్‌లందరికీ టికెట్లు ఇస్తామని ప్రకటించారు. అందులో భాగంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో నలుగురు ఎమ్మెల్యేలు ఉండగా, పెద్దాపురం నుంచి నిమ్మకాయల చినరాజప్పకు, మండపేట నుంచి వేగుళ్ల జోగేశ్వరరావుకు తిరిగి టికెట్ ఇచ్చారు. రాజమహేంద్రవరం సిటీలో ఆదిరెడ్డి కుటుంబం కోరిక మేరకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ స్థానంలో ఆమె భర్త ఆదిరెడ్డి వాసుకు చోటు కల్పించారు. గోరంట్లకు రూరల్ నుంచి సీటు కేటాయించాల్సి ఉంది. కానీ ఇక్కడ జనసేన ఇన్‌చార్జి కందుల దుర్గేష్ కూడా పట్టుబడుతున్నారు. 2019 ఎన్నికల్లో ఎక్కువ ఓట్లు తెచ్చుకున్నారు.ఇక్కడ త్రిముఖ పోటీలో విజయం సాధించిన గోరంట్ల బుచ్చయ్యచౌదరి 74,166 ఓట్లు తెచ్చుకోగా,వైసీపీ అభ్యర్థి ఆకుల వీర్రాజుకు 63,762 ఓట్లు, జనసేన అభ్యర్థి కందుల దుర్గేష్‌కు 42,685 ఓట్లు లభించాయి. దుర్గేష్ జనసేనలో కీలకనేతగా ఉన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడిగా ఆయన పార్టీని నడిపించారు. జనసేన పొలిటికల్ అఫైర్స్‌కమిటీ సభ్యుడిగా ఉన్నారు.దీంతో ఈ సీటు విషయంలో ఇద్దరు నేతలను ఎవరూ కాదనలేని పరిస్థితి ఏర్పడింది. సిట్టింగ్ ఎమ్మెల్యేకు సీటిస్తామని చంద్రబాబు గోరంట్లకు మాటివ్వగా, రూరల్ నుంచి జనసేన పోటీ చేస్తుందని, దుర్గేష్‌ను వదులుకోలేమని ఇటీవల రాజమహేంద్రవరంలో పవన్ కల్యాణ్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో ఈ సీటుకు పీటముడిపడింది. దీంతో తొలిజాబితాలో అభ్యర్థిని ప్రకటించలేని పరిస్థితి ఏర్పడింది. కానీ ఇవాళ చంద్రబాబు,పవన్ విలేకరుల సమావేశంలో తొలి అభ్యర్థుల ప్రకటన చేసిన తర్వాత వేదిక కింద చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ గోరంట్ల, దుర్గేష్ ఇద్దరికీ ఈ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇస్తామని చెప్పడం గమనార్హం.ఇద్దరిని పిలిచి మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని చెప్పడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఎవరిని ఎక్కడ నుంచి పోటీ చేయిస్తారనేది అధిష్ఠానం నోటి నుంచే రావాల్సి ఉంది.ఎమ్మెల్యే గోరంట్ల మాత్రం తనకు చంద్రబాబు హామీ ఇచ్చారని, రూరల్ నుంచే పోటీ చేస్తానని చెబుతున్నారు.కందుల దుర్గేష్‌కు పిలుపు రావడంతో విజయవాడ వెళ్లారు. దుర్గేష్‌కు రూరల్ ఇస్తే, గోరంట్లకు ఎక్కడ కేటాయిస్తారో మరి. లేక గోరంట్లకే ఈ సీటు కేటాయిస్తే దుర్గేష్‌కు నిడదవోలు సీటు కేటాయించే అవకాశం ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. అక్కడ టీడీపీ నుంచి మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, సీనియర్‌నేత కుందుల సత్యనారాయణ పోటీ పడుతున్నారు. మొత్తం ఈ వ్యవహారం పెద్ద పీటముడిగా బిగిసింది.





అనపర్తిలో తండ్రి నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి స్వీటు తినిపిస్తున్న తనయుడు, రాజానగరంలో బత్తులను ఆలింగనం చేసుకుంటున్న జీవీఆర్ చౌదరి

పెద్దాపురంలో నిలిచిన అభివృద్ధి కొనసాగిస్తా : చినరాజప్ప

రెండు దఫాలు పెద్దాపురం నియోజకవర్గం నుంచి గెలుపొందా. మొదటి దఫాలో పెద్దాపురం నియోజకవర్గాన్ని వెయ్యి కోట్లతో అభివృద్ధి చేశా. రెండో దఫా గెలుపొందినా వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండడంతో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయింది. మూడో దఫా తిరిగి పెద్దాపురం నుంచే పోటీ చేసే అవకాశం ఇవ్వడం ఆనందంగా ఉంది. అదే రేపటి నుంచి ప్రచారంలో ప్రజలకు వివరించి గెలుపు సునాయాసం చేసుకుంటా.

మండపేట సీటు బాబు, పవన్‌కు బహుమతిగా ఇస్తా : వేగుళ్ల

మూడోసారి మండపేట నుంచి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి సీటును చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌కు బహుమతిగా ఇస్తా. మొదటి జాబితాలో తనకు చోటు దక్కడంపై ఆనందం వ్యక్తం చేశారు.తనను ఆదరించిన నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా.

జగ్గంపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా : జ్యోతుల నెహ్రూ

గతేడాది ఫిబ్రవరిలోనే చంద్రబాబు జగ్గంపేట వచ్చిన సందర్భంలోనే నన్ను అభ్యర్థిగా ప్రకటించారు. పవన్‌కల్యాణ్ ఆశీస్సులతో జగ్గంపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా.

8వ సారి కొత్తపేట నుంచి పోటీ : బండారు సత్యానందరావు

టీడీపీ కొత్తపేట అసెంబ్లీ సీటు కేటాయించిన చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌కు రుణపడి ఉంటా. 1989 నుంచి ఇప్పటి వరకూ 7 సార్లు అసెంబ్లీకి పోటీ చేసి మూడు సార్లు గెలిచా. ఇప్పుడు 8వ సారి ఎన్నికలకు సంసిద్ధంగా ఉన్నా. తెలుగుదేశం, జనసేన పార్టీల శ్రేణులతో కలిసి ఒక ప్రణాళికతో ముందుకు వెళతా. రాష్ట్రంలో జరుగుతున్న వైసీపీ అరాచకాలకు, అవినీతికి ప్రజలు ముగింపు పలికేందుకు ఎదురుచూస్తున్నారు. ప్రజలంతా టీడీపీ, జనసేన పార్టీ ఉమ్మడి ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు.

అనపర్తిలో జనసేన సహకారంతో విజయం సాధిస్తా : నల్లమిల్లి

తనపై నమ్మకంతో టికెట్ కేటాయించిన చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లకు కృతజ్ఞతలు.. అనపర్తిలో జనసేన సహకారంతో విజయం సాధిస్తా.రామకృష్ణారెడ్డి విజయానికి సంపూర్ణ మద్దతు అందజేస్తున్నామని జనసేన ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు అన్నారు.

ముమ్మిడివరంలో విజయం సాధిస్తా : దాట్ల

నాపై నమ్మకంతోనే టీడీపీ ముమ్మిడివరం టిక్కెట్ కేటాయించిన చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌కు కృతజ్ఞతలు. పార్టీలకతీతంగా అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు వెళతా. టీడీపీ, జనసేన నాయకులతో పనిచేసి విజయం సాధిస్తా.

కాకినాడ రూరల్‌లో సమన్వయంతో ముందుకు : పంతం నానాజీ

నాపై నమ్మకంతో కాకినాడ రూరల్ సీటును ఖరారు చేసిన పవన్‌కల్యాణ్, చంద్రబాబుకి కృతజ్ఞతలు.టీడీపీ-జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల్ని సమన్వయం చేసుకుంటూ ముందుకెళతాం.నియోజకవర్గంలో అసాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు కృషి చేస్తా. కాగా పొత్తులో టిక్కెట్ సాధించిన నానాజీని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మిసత్యనారాయణ దంపతులు అభినందించారు. పార్టీ ఆదేశాల మేరకు సహకరిస్తామన్నారు.

రాజమహేంద్రవరాన్ని టీడీపీ కంచుకోటగా చేస్తా : ఆదిరెడ్డి వాసు

చంద్రన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటా. ఈ ఎన్నికల్లో వార్ వన్ సైడ్ కాబోతుంది. భరత్ కాదు కాదా అటువంటి వాళ్ళు వందమంది ఉన్నా వైసీపీకి డిపాజిట్లు కూడా రావు. రాజమహేంద్రవరాన్ని టీడీపీ కంచుకోటగా మారుస్తా. మాపై నమ్మకంతో ఈ రోజు నాకు సీటు ఇచ్చిన చంద్రబాబు, నారా లోకేశ్, పవన్ కల్యాణ్‌లకు కృతజ్ఞతలు.

రాజానగరంలో.. జన సైనికుడినే : బత్తుల బలరామకృష్ణ

జనసేనలో ఒక సామాన్య జనసైనికుడిగా పార్టీ కోసం అహర్నిశలు పనిచేశా. నిజాయితీగా పనిచేసిన కార్యకర్తలను పవన్‌కల్యాణ్ భుజాన ఎత్తుకుని మోస్తారు.నా విషయంలో అదే రుజువైంది.చంద్రబాబు, పవన్ రాజానగరం నియోజకవర్గానికి తన పేరు ప్రకటించడం ఆనందంగా ఉంది. రేపటి నుంచే ఉమ్మడి కార్యాచరణతో ముందుకెళతా.

తుని నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతా : యనమల దివ్య

పార్టీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటా. నా తండ్రి యనమల రామకృష్ణుడు అడుగుజాడల్లో ముందుకెళతా.తుని నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడతా. అవినీతి రహిత పాలనకు శ్రీకారం చుట్టి తుని నియోజకవర్గ ప్రజలకి సేవలందిస్తా.

గన్నవరం టిక్కెట్ ఊహించలేదు : మహాసేన రాజేశ్

ఎమ్మెల్యే టిక్కెట్ వస్తుందని.. ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడతానని కలలో కూడా అనుకోలేదు. రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకమైన పి.గన్నవరం నియోజకవర్గానికి తనను టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం ఎంతో ఆనందంగా ఉంది. కలలో కూడా ఊహించని అవకాశం. సంతోషంగా ఉంది.18 మంది దళితులకు మొదటి జాబితాలోనే సీట్లు ఇచ్చి చంద్రబాబు తన గొప్పతనం చాటుకున్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం సామాన్యులకు ఇవ్వడం ఎంత గొప్ప విషయం. బడుగు బలహీన వర్గాలను ద్వేషించే జగన్మోహన్ రెడ్డిని ఓడించి 2024లో టీడీపీ, జనసేన జెండాను రెపరెపలాడిద్దాం. కాగా పొత్తు ధర్మంలో భాగంగా ఉమ్మడి అభ్యర్థి ఎవరైనప్పటికీ వారి విజయానికి కృషి చేస్తామని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గిడ్డి సత్యనారాయణ అన్నారు.



సామర్లకోటలో నిమ్మకాయల చినరాజప్పకు గజమాలతో అభినందన



(కాకినాడ - ఆంధ్రజ్యోతి) :

- ఉమ్మడి జిల్లాలో అభ్యర్థుల వెల్లడి
- టీడీపీ 9, జనసేన 2
- ఇద్దరు సిట్టింగ్‌లు, నలుగురు మాజీలు
- బరిలో నలుగురు కొత్తవారు
- కాకినాడ రూరల్‌కు నానాజీ
- 8 సీట్లలో అభ్యర్థుల ప్రకటన వాయిదా
- సీట్ల సర్దుబాటుపై కొనసాగుతున్న చర్చలు
- రాజమహేంద్రవరం రూరల్‌లో ఉత్కంఠ
- మరో 3 స్థానాల్లో జనసేన పోటీ

అసెంబ్లీ ఎన్నికల రణక్షేత్రంలో ఉమ్మడి తూర్పుగోదావరిలో బరిలోకి దిగనున్న అభ్యర్థుల జాబితాను టీడీపీ,జనసేన పార్టీలు ప్రకటించాయి. కొంత కాలంగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న జాబితాను ఎట్టకేలకు శనివారం ఉదయం అధికారికంగా వెల్లడించాయి.రకరకాల వడపోతలు, మదింపుల అనంతరం గెలుపుగుర్రాలను గుర్తించి సీట్లను ఖరారు చేశాయి.తొలివిడత జాబితాలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి మొత్తం 11 మంది అభ్యర్థులను ప్రకటించాయి. ఇందులో తొమ్మిది స్థానాల్లో టీడీపీ, రెండు చోట్ల జనసేన తమ అభ్యర్థుల పేర్లను వెల్లడించాయి. టీడీపీ ప్రకటించిన తొమ్మిది మంది అభ్యర్థుల్లో మండపేట, పెద్దాపురం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యేలు వేగుళ్ల, చినరాజప్పకు టికెట్లు ఖరారు చేశారు.జగ్గంపేట,ముమ్మిడివరం, కొత్తపేట, అనపర్తిలో మార్పులేవీ లేకుండా ప్రస్తుత ఇన్‌చార్జులైన నలుగురు మాజీ ఎమ్మెల్యేలకు సీట్లు ప్రకటించారు. తుని, రాజమహేంద్రవరం సిటీ, పి.గన్నవరం నియోజకవర్గాలకు పూర్తిగా కొత్త ముఖాలను సైకిల్ పార్టీ బరిలో దించింది.జనసేన ప్రకటించిన రెండు సీట్లలో రాజానగరం నుంచి బత్తుల బలరామకృష్ణ తొలిసారి పోటీ చేస్తున్నారు.ఇంకా 8 సీట్లలో అభ్యర్థుల ప్రకటన వాయిదా పడింది.రాజమహేంద్రవరం రూరల్ స్థానం దాదాపు టీడీపీకే ఖాయమైంది. రాజోలు నుంచి జనసేన పోటీ చేయనుంది.ఇంకా ఆరు సీట్లలో రంపచోడవరం మినహా మిగిలిన ఐదులో రెండు స్థానాల్లో జనసేన బరిలో దిగే అవకాశం ఉంది.

ఆచితూచి.. బేరీజు వేసి...

రాబోయే ఎన్నికల్లో వైసీపీ డబ్బు, మద్యం, అధికార బలంతో బరిలోకి దిగడానికి సన్నాహాలు చేసిన నేపథ్యంలో అధికార పార్టీని బలంగా ఢీకొని విజయబావుటా ఎగురవేసే సత్తా, సామర్థ్యం ఉన్న అభ్యర్థులను ఎంపిక చేయడానికి టీడీపీ, జనసేన పార్టీలు సుదీర్ఘ కసరత్తు చేశాయి.దీనిలో భాగంగా ప్రకటించబోయే అభ్యర్థి శక్తిసామర్థ్యాలతో పాటు ప్రజామోదం ఉండేలా పలు జాగ్రత్తలు తీసుకున్నాయి. ఒకవక్క అధికార వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జులను ఇప్పటికే ప్రకటించడంతో టీడీపీ కూటమిపై ఒత్తిడి పెరిగింది. అభ్యర్థులను ఇంకా ప్రకటించకపోవడంతో కొంత టెన్షన్ నెలకొంది. అయినా ఎక్కడా ఒత్తిడికి లోనవకుండా టీడీపీ తన అభ్యర్థులపై అన్నిరకాల మదింపులు చేసి గెలుపు గుర్రాలు అని నిర్ధారించుకుని ఎట్టకేలకు శనివారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో తొలి విడతలో 9 మంది అభ్యర్థులను ప్రకటించింది. ఇందులో కాకినాడ పార్లమెంట్ పరిధిలో తుని, జగ్గంపేట, పెద్దాపురం సీట్లను, అమలాపురం పార్లమెంట్ స్థానం పరిధిలో ముమ్మిడివరం, పి.గన్నవరం, కొత్తపేట, మండపేట సీట్లను,రాజమహేంద్రవరం పార్లమెంట్ స్థానం పరిధిలో అనపర్తి, రాజమహేంద్రవరం సిటీ టికెట్లను టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించారు. ఈ తొమ్మిది మందిలో మండపేట, పెద్దాపురం స్థానాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలు వేగుళ్ల జోగేశ్వరరావు, చినరాజప్పకు మళ్లీ సీట్లు ఖాయం చేశారు. జగ్గంపేట నుంచి జ్యోతుల నెహ్రూ, ముమ్మిడివరం దాట్ల సుబ్బరాజు, కొత్తపేట బండారు సత్యానందం, అనపర్తి నుంచి రామకృష్ణారెడ్డికి తిరిగి సీట్లు ఖరారయ్యాయి. ప్రస్తుతం నియోజకవర్గ ఇన్‌చార్జులుగా కొనసాగుతున్న వీరంతా మాజీ ఎమ్మెల్యేలే. గత ఎన్నికల్లో వీరంతా పోటీ చేశారు. ఇదిలా ఉంటే తుని సీటును యనమల రామకృష్ణుడు తనయ దివ్యకు ఖాయం చేశారు. గతేడాది ఇక్కడున్న ఇన్‌చార్జి యనమల కృష్ణుడుని తప్పించి ఆ స్థానంలో దివ్యను దించారు. పూర్తిగా ఈమె రాజకీయాలకు కొత్త. తొలిసారిగా అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. రాజమహేంద్రవరం సిటీ నుంచి ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ స్థానంలో ఆమె భర్త ఆదిరెడ్డి వాసుకు సీటు ప్రకటించారు. ఈయన కూడా తొలిసారిగా ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. గడచిన అయిదేళ్ల నుంచీ ఈయన నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు పర్యవేక్షిస్తున్నారు. ఈ దఫా తానే బరిలోకి దిగుతానని అధిష్ఠానాన్ని ఒప్పించి సీటు తెచ్చుకున్నారు. అమలాపురం పార్లమెంట్ స్థానం పరిధిలో పి.గన్నవరం సీటును మహాసేన రాజేష్‌కు ఖరారు చేశారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన ఈయన రెండేళ్ల కిందట టీడీపీలో చేరారు. అధికార పార్టీ అక్రమాలు, అరాచకాలపై పోరాడతారనే పేరు తెచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో గన్నవరం సీటు కేటాయించారు. వాస్తవానికి ఈ నియోజకవర్గానికి గడచిన మూడేళ్లుగా పూర్తిస్థాయి ఇన్‌చార్జి లేరు. ఈ నేపథ్యంలో టికెట్లు ఆశిస్తోన్న నేతలతో పార్టీ సమన్వయ కమిటీని నియమించింది.అయితే వీరి బలాబలాలపై ఐవీఆర్ఎస్ విధానంలో టీడీపీ సర్వే చేపట్టింది. అందులో భాగంగానే రాజేష్‌కు సీటు ఖాయం చేసింది. అయితే టీడీపీ ఆశావహులు కొందరు రాజేష్‌కు టిక్కెట్ ఇవ్వడంపై కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు. మరోపక్క జనసేన ఇద్దరు అభ్యర్థులను ప్రకటించింది. కాకినాడ రూరల్ నుంచి అందరూ ఊహించినట్టుగానే పంతం నానాజీ పేరును పవన్ ప్రకటించారు. ఈ సీటు జనసేనకు ఇచ్చే ఉద్దేశంతో టీడీపీ కూడా ఇక్కడ ఆశావహులకు ముందే విషయాన్ని వెల్లడించి జనసేనకు సహకరించేలా కొన్నేళ్ల కిందటే సంసిద్ధులను చేసింది. రెండో సీటుకు రాజానగరం నుంచి బత్తుల బలరామకృష్ణ పేరును ఖరారు చేశారు. ఈ సీటు కూడా జనసేనకు ఇవ్వడానికి టీడీపీ ముందే సిద్ధమైంది.ఈ నేపథ్యంలో రాజానగరం నుంచి తాము పోటీచేస్తున్నట్టు ఇప్పటికే జనసేన ప్రకటించింది.ఒకరకంగా చెప్పాలంటే శనివారం ప్రకటించిన ఉమ్మడి జాబితా అందరికీ పూర్తి ఆమోదయోగ్యమనే చెప్పాలి. మరోపక్క టిక్కెట్ల వెల్లడి సమయంలో చంద్రబాబు మాట్లాడుతూ తొలి విడతలో ప్రకటించిన అభ్యర్థుల విషయంలో ఎప్పుడూ లేనంత భారీ కసరత్తు చేశామని, నియోజకవర్గాల్లో వేలాది మంది ద్వారా అభిప్రాయ సేకరణ చేపట్టి గెలుపు గుర్రాలుగా భావించాకే పేర్లను ప్రకటిస్తున్నామని వివరించారు.

త్వరలో ఆ సీట్లలోను...

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మొత్తం 19 సీట్లకుగాను శనివారం 11 చోట్ల అభ్యర్థుల పేర్లు ఖరారయ్యాయి. ఇంకా ఎనిమిది స్థానాల్లో అభ్యర్థులు ఎవరనేది తేలాల్సి ఉంది. అయితే వీటిలో రాజోలు సీటు ఇప్పటికే జనసేనకు ఖాయమైంది. ఇక్కడి నుంచి అభ్యర్థి ఎవరనేది పవన్ కల్యాణ్ రెండు రోజుల్లో ప్రకటించనున్నారు. రాజమహేంద్రవరం రూరల్‌కు టీడీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, జన సేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్ పోటీ పడుతున్నారు.సీటు విషయంలో కొంత తర్జనభర్జన కొనసాగుతోంది. ప్రత్తిపాడు, పిఠాపురం, అమలాపురం, రామచంద్రపురం స్థానాల విషయంలో ఇరు పార్టీల సీట్ల సర్దుబాటు చర్చలు కొనసాగుతున్నాయి. వీటిలో రెండు చోట్ల పోటీ చేయాలని జనసేన భావిస్తున్నట్టు చెబుతున్నారు.ఇదే విషయమై పవన్ మాట్లాడుతూ జనసేన పోటీ చేసే స్థానాలపై రెండు రోజుల్లో ప్రకటన చేస్తామని పేర్కొన్నారు.త ద్వారా ఆ సీట్లు ఏవనేదానిపై స్పష్టత రానుంది.ఆ తర్వాత మిగిలిన సీట్లలో టీడీపీ అభ్యర్థుల పేర్లు ప్రకటించనున్నారు.కాకినాడ సిటీ, రంప చోడవరం సీట్లలో టీడీపీయే బరిలోకి దిగనుంది.

వైసీపీ గుండెల్లో రైళ్లు..

ఉమ్మడి జిల్లాలో అసెంబ్లీ సీట్లకు అభ్యర్థుల ఎంపికపై అధికార వైసీపీ ఆపసోపాలు పడుతోంది. ఇప్పటి వరకు ఐదు విడతల్లో జాబితాలు విడుదల చేసినా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సగం సీట్లలో కూడా అభ్యర్థులను ప్రకటించలేకపోయింది. కానీ టీడీపీ, జనసేనలు కాస్త ఆలస్యమైనా ఒకేసారి సగానికిపైగా స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించి స్పీడ్ పెంచాయి.దీంతో ఇప్పుడు వైసీపీ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఉమ్మడి అభ్యర్థుల ప్రకటన తర్వాత నియోజకవర్గాల్లో అలజడి రేగుతుందని భావించినా అదెక్కడా లేకపోవడంతో వైసీపీ కంగుతిన్నట్లయింది.

అడిషనల్ ఎస్పీ(క్రైమ్స్)గా

సర్కార్ బాధ్యతల స్వీకరణ



రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా క్రైమ్స్ విభాగం అడిషనల్ ఎస్పీగా టి.సర్కార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎస్పీ జగదీశ్‌ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎన్నికల నేపథ్యంలో అయనకు ఎస్పీ పలు సూచనలు చేశారు. 1989 బ్యాచ్ ఎస్ఐ అయిన సర్కార్ విధుల్లో ప్రతిభతో అంచెలంచెలుగా ఎదిగి అడిషనల్ ఎస్పీ స్థాయికి ఎదిగారు. కర్నూలు అడిషనల్ ఎస్పీ(అడ్మిన్)గా విధులు నిర్వర్తిస్తూ పోలీస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. అక్కడి నుంచి జిల్లాకు బదిలీపై వచ్చారు. ఆయన మాట్లాడుతూ పూర్తి సమన్వయంలో నేరాల అదుపునకు కృషి చేస్తామని చెప్పారు. ప్రాపర్టీ నేరాలపై దృష్టి సారిస్తామన్నారు.ఇప్పటి వరకూ ఆ స్థానంలో పనిచేసిన జి.వెంకటేశ్వరరావు ఎన్నికల సంఘం నిర్దేశాల్లో భాగంగా బదిలీ అయిన సంగతి విదితమే.

మహర్దశ దిశగా రాజమహేంద్రవరం

రైల్వే స్టేషన్ తొలి అడుగు

రేపు ప్రధాని వర్చువల్‌గా శంకుస్థాపన

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): రాజమండ్రి రైల్వే స్టేషన్ మహర్దశ దిశగా తొలి అడుగు పడనుంది. అమృత్ భారత్ స్టేషన్ల స్కీంలో భాగంగా అధునాతన సదుపాయాలతో అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం రూ.214కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం దేశవ్యాప్తంగా ఎంపికైన స్టేషన్ల కోసం వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. వీటిలో రాజమండ్రి కూడా ఉంది. ప్రజలు కార్యక్రమాన్ని తిలకించడానికి వీలుగా రాజమండ్రి రైల్వే స్టేషన్‌లో స్ర్కీన్లు తదితర ఏర్పాట్లను రైల్వే అధికారులు చేస్తున్నారు. ఉదయం 10.30 గంటల నుంచే వివిధ కార్యక్రమాలు ప్రారంభం కాగా 12.30గంటల సమయంలో ప్రధాని వర్చువల్ విధానంలో శంకుస్థాపన నిర్వహిస్తారు. అమృత్ భారత్‌లో భాగంగా అధునాతన సదుపాయాలతో అభివృద్ధి చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 554 స్టేషన్లలో రాజమండ్రి చోటు దక్కించుకోవడం తెలిసిందే. అమృత్ భారత్ స్టేషన్‌గా చేసే అభివృద్ధిలో భాగంగా ఇప్పుడు ఉన్న రైల్వే స్టేషను రూపు రేఖలను పూర్తిగా మార్చేస్తారు. అంతర్జాతీయ స్థాయిలో సదుపాయాలు కల్పిస్తారు. ఇటు గూడ్స్‌షెడ్ నుంచి అటు ఐదుబళ్ల మార్కెట్ వరకూ వివిధ కార్యాలయాలు, ప్రయాణికులకు మెరుగైన సదుపాయాల కోసం నిర్మాణాలు జరుగుతాయి. ఈ నేపథ్యంలో రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్ దశ దిశ మారనుంది. ఆరో ప్లాట్‌ఫాం నిర్మాణంపై ఎలాంటి సమాచారం లేదు.



బాధితుడి ఇంటి వద్ద పరిశీలిస్తున్న అధికారులు

పుల్లలపాడులో డెంగీ కేసు

నల్లజర్ల,ఫిబ్రవరి 24 : పుల్లలపాడు గ్రామంలో డెంగీ కేసు నమోదైనట్టు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి.ప్రసాద్ తెలిపారు.అంగన్‌వాడీ సమీపంలో నివాసం ఉంటున్న కొడగళ్ళ దుర్గారావు(40) ఈ నెల 16 తేదీన జ్వరం వచ్చిందని స్థానికంగా మందులు వాడినా తగ్గకపోవడంతో ఈ నెల 21వ తేదీన ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారన్నారు.అక్కడ డెంగీ శాంపిల్ తీయడంతో 23వ తేదీన డెంగీ కేసుగా వెల్లడించినట్టు చెప్పారు.రోగి పరిస్థితి బాగానే ఉందన్నారు.శనివారం బాధితుడి ఇంటిని వైద్యుల బృందం పరిశీలించింది.కుటుంబ సభ్యులు ఏలూరులో ఉండడంతో ఇంటికి తాళాలు వేసి ఉన్నాయి.ఇంటి పరిసరాలను పరిశీలించారు.రాత్రి వేళ దోమలు నశించడానికి మందును ఫాగింగ్ మిషన్‌తో చేయిస్తున్నట్టు చెప్పారు.రక్షిత మంచి నీటిని క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు.అన్ని గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ తెల్లం గంగాధరరావు,జీ.వి.వి ప్రసాద్ పాల్గొన్నారు.

వివిధ అంశాలపై కలెక్టర్‌తో సీఎస్ సమీక్ష

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): వివిధ అంశాలకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ మాధవీలత, జేసీ తేజ్‌భరత్ తదితర అధికారులు పాల్గొన్నారు. గ్రూప్-2 ఏర్పాట్లు, రెవెన్యూ శాఖకు సంబంధించి మూడో దశ రీసర్వే, ఇనామ్, అసైన్డ్ భూముల ఫ్రీహోల్డ్, ఇంటి స్థలాల నమోదు, హౌసింగ్ నిర్మాణాలు, పంచాయతీ రాజ్ ఉపాధిహామీ, ప్రాధాన్య భవనాలు, ఆరోగ్యం వైద్యం తదితర అంశాలపై ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రూప్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ వివరించారు. ఉపాధిహామీ పథకం కింద 48లక్షల పని దినాలకుగాను 46లక్షల ఏడు వేల పని దినాలు సాధించామన్నారు. మార్చి నెలలో చేరుకోవాల్సిన లక్ష్యాల కోసం క్షేత్ర స్థాయిలో పనులు గుర్తించడం జరిగిందన్నారు.

వైభవంగా చక్రస్నానం

చక్రపెరుమాళ్ స్వామికి ప్రత్యేక పూజలు

అంతర్వేది తీరానికి పోటెత్తిన భక్తజనం



పెరుమాళ్‌స్వామికి చక్రస్నానం

7లో

టీడీపీ, జనసేన అభ్యర్థుల బయోడేటాలు

ఉమ్మడి తూర్పుగోదావరిలో బరిలోకి దిగనున్న అభ్యర్థుల జాబితాను టీడీపీ, జనసేన పార్టీలు ప్రకటించాయి. జాబితాను శనివారం ఉదయం అధికారికంగా వెల్లడించాయి. తొలివిడత జాబితాలో ఉమ్మడి తూ.గో. జిల్లాకు సంబంధించి మొత్తం 11మంది అభ్యర్థుల బయోడేటా వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

నియోజకవర్గం : పెద్దాపురం

పార్టీ : తెలుగుదేశం
అభ్యర్థి పేరు : నిమ్మకాయల చినరాజప్ప
వయస్సు : 70
విద్యార్హతలు : ఎం.ఏ
తల్లిదండ్రులు : వెంకట రంగయ్య, కొండమ్మ
భార్య : అనురాధ
కుమారుడు : రంగనాగ్
కుమార్తె : కల్యాణి
స్వగ్రామం : పెదగాడవల్లి, ఉప్పలగుప్తం మండలం

రాజకీయ నేపథ్యం: నిమ్మకాయల చినరాజప్ప 2014 ఎన్నికల్లో పెద్దాపురం నియోజక వర్గం నుంచి తెలుగుదేశం పార్టీ తరఫున గెలుపొంది రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగానూ, హోంమంత్రిగానూ 2019 వరకూ బాధ్యతలు నిర్వహించారు. తదుపరి 2019లో జరిగిన ఎన్నికలలో కూడా రెండవ దఫా తిరిగి పెద్దాపురం నియోజకవర్గం నుంచి అనూహ్యంగా గెలుపొందారు. అంతకుముందు 2007-2013 నాటి కాలంలో శాసనమండలి సభ్యుడిగా ఉన్నారు. 2004-2006 మినహా 1989 నుంచి 2014 వరకూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవిలో కొనసాగారు. 1982లో నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీలోకి చేరి క్రియాశీలక సభ్యునిగా కొనసాగారు. ఎన్టీఆర్ పార్టీ ప్రకటించినపుడు చినరాజప్ప ఎన్టీఆర్ సమక్షంలోనే ఉన్నారు. 1986లో తూర్పుగోదావరి జిల్లా పార్టీ ఉపాధ్యక్షునిగా ఎన్నికయ్యారు. 1987లో ఉప్పలగుప్తం మండల పరిషత్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1995లో రాష్ట్ర మెడికల్ అండ్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్‌గా, 2001లో కెనరా బ్యాంక్ డైరక్టర్‌గా వివిధ పదవులు అధిరోహించారు.

నియోజకవర్గం : జగ్గంపేట

పార్టీ : తెలుగుదేశం
అభ్యర్థి పేరు : జ్యోతుల నెహ్రూ
వయస్సు : 71
విద్యార్హతలు : ఎంఏ (పొలిటికల్ సైన్స్)
తల్లిదండ్రులు : జ్యోతుల నాగేశ్వరరావు, సుబ్బయ్యమ్మ
భార్య పేరు : మణి.
కుమారుడు : జ్యోతుల నవీన్, కోడలు లక్ష్మీదేవి
కుమార్తె : తోట సునీత, అల్లుడు : తోట సర్వారాయుడు

రాజకీయ నేపథ్యం: తొలిత 1981లో రంగంపేట సొసైటీకి పోటీచేసి ఓటమి చెందారు. అనంతరం మామిడాడ సొసైటీ చైర్మన్‌గా విజయం సాధించారు. జగ్గంపేటలో 1991లో టీడీపీ తరఫున ఉపఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారు. అనంతరం జగ్గంపేట నుంచే 1994, 1999 సాధారణ ఎన్నికలలో టీడీపీ అభ్యర్థిగా వరుసగా రెండుసార్లు విజయం సాధించారు. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటనరసింహంపై ఓడిపోయారు. తర్వాత 2009లో ప్రజారాజ్యం పార్టీ తరుఫున పోటీచేసి ఓడిపోయారు. 2014 ఎన్నికల్లో వైసీపీ తరఫున పోటీ చేసి విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో టీడీపీ తరుఫున పోటీచేసి ఓడిపోయారు.

నియోజకవర్గం : తుని

పార్టీ : తెలుగుదేశం
అభ్యర్థి పేరు : యనమల దివ్య
వయస్సు : 39
విద్యార్హతలు : బీటెక్, ఎంబీఏ ఫైనాన్స్(యూకే)
తండ్రి : యనమల రామకృష్ణుడు, మాజీ మంత్రి, ప్రతిపక్ష నేత.
భర్త : గోపీనాథ్ (ఐపీఎస్)
కుమారుడు : రవి
కుమార్తె : జ్యోష్న
స్వగ్రామం : ఏవీ నగరం

రాజకీయ నేపథ్యం: తన తండ్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి ప్రవేశించారు. ప్రస్తుతం తుని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు.

నియోజకవర్గం : అనపర్తి

పేరు : నల్లమిల్లి రామకృష్ణారెడ్డి
విద్యార్హతలు : బీఈ సివిల్ ఇంజనీర్
వయస్సు : 58
తల్లిదండ్రులు : నల్లమిల్లి మూలారెడ్డి మాజీ ఎమ్మెల్యే, సత్యవతి దంపతులు
భార్య : నల్లమిల్లి మహాలక్ష్మి
కుమారుడు : నల్లమిల్లి మనోజ్‌రెడ్డి
కుమార్తె : నల్లమిల్లి సనాతిని
నివాసం : రామవరం,అనపర్తి మండలం

రాజకీయనేపథ్యం : 2012 నుంచి అనపర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బాధ్యతలు. 2014 ఎమ్మెల్యేగా టీడీపీ నుంచి గెలుపు. 2019 ఎమ్మెల్యేగా ఓటమి. అంతకు ముందు రామకృష్ణారెడ్డి తండ్రి నల్లమిల్లి మూలారెడ్డి 1983 నుంచి వరుసగా ఏడు పర్యాయాలు టీడీపీ అభ్యర్థిగా పోటీ నాలుగు సార్లు విజయం, మూడుసార్లు ఓటమి.

నియోజకవర్గం : ముమ్మిడివరం

పార్టీ : తెలుగుదేశం
అభ్యర్థి పేరు : దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు)
తల్లిదండ్రులు : వెంకటసత్యనారాయణరాజు, నారాయణమ్మ
వయస్సు : 51
విద్యార్హతలు : ఇంటర్మీడియట్ (బీపీ)
భార్య : పార్వతి
కుమార్తెలు : స్నేహిత, శ్రావ్య

రాజకీయ నేపథ్యం : 1995లో టీడీపీలో చేరారు. 2004 సంవత్సరంలో మురమళ్ల జడ్పీ హైస్కూలు విద్యాకమిటీ చైర్మన్‌గాను, 2005 నుంచి 2013 పీఏసీఎస్ అధ్యక్షుడుగాను పనిచేశారు. 2009లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి నడింపల్లి శ్రీనివాసరావు ఓటమి చెందడం, ఆ తరువాత ఆయన మృతిచెందడంతో సుబ్బరాజు టీడీపీ బాధ్యతను భుజాన వేసుకున్నారు. 2014లో 29,538 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2019లో జరిగిన ఎన్నికల్లో 5547 ఓట్లతో వైసీపీ అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్‌కుమార్‌పై ఓటమి చెందారు.

నియోజకవర్గం : పి.గన్నవరం

పార్టీ : తెలుగుదేశం
అభ్యర్థి పేరు : సరిపెల్ల రాజేష్‌కుమార్ (మహాసేన రాజేష్)
వయస్సు : 43
విద్యార్హతలు : బి.కాం
తండ్రి పేరు : సరిపెల్ల సాధుసుందర్‌సింగ్
తల్లి పేరు : స్వర్ణలక్ష్మి (మాజీ ఉపసర్పంచ్ ఉత్తరకంచి)
భార్య పేరు : హారిక,
పిల్లలు : సంజనషోబిత, మధుభాషిని
నివాసం : ఉత్తరకంచి, ప్రత్తిపాడు మండలం, కాకినాడ జిల్లా

రాజకీయ నేపథ్యం: 2017లో మహాసేన అనే సంస్థను స్థాపించి అనంతరం 2018లో జగన్మోహనరెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. అలాగే వైసీపీలో జరిగిన పలు పరిణామాలతో కొద్దికాలానికే బయటకు వచ్చేశారు. 2022లో సామర్లకోటలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో టీడీపీలో చేరారు. మూడేళ్ల నుంచి వైసీపీ ప్రభుత్వ అరాచకాలపై మహాసేన సోషల్ మీడియా వేదికగా పోరు సాగిస్తున్నారు.

నియోజకవర్గం : మండపేట

పార్టీ : తెలుగుదేశం
అభ్యర్థి పేరు : వేగుళ్ల జోగేశ్వరరావు
వయస్సు : 69
విద్యార్హతలు : బి.కాం
తల్లిదండ్రులు : సర్దార్ వేగుళ్ల వీర్రాజు, మాణిక్యాంబ
భార్య పేరు : విజయలక్ష్మి
కుమార్తెలు : మణిమంజరి, సాయిసుమన
నివాసం : పాటిమీద, కేపీ రోడ్డు, మండపేట

రాజకీయ నేపథ్యం : 1989లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడుగా పనిచేశారు. 1999లో టీడీపీలో చేరారు. తొలిసారిగా మండపేట మున్సిపల్ చైర్మన్‌గా టీడీపీ తరఫున పోటీచేసి 2000వ సంవత్సరంలో విజయం సాధించారు. 2004లో ఆలమూరు అసెంబ్లీ స్థానం నుంచి టీడీపీ తరఫున స్వల్ప మెజార్టీతో ఓటమిపాలయ్యారు. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఆలమూరు నుంచి విడిపోయి మండపేట నియోజకవర్గం 2009లో ఏర్పడింది. మండపేట అసెంబ్లీ నుంచి టీడీపీ తరఫున 2009, 2014, 2019లలో మూడుసార్లు వరుసగా టీడీపీ తరఫున పోటీచేసి గెలుపొందారు. ఇప్పుడు మరోసారి 2024లో జరిగే ఎన్నికల్లో నాల్గవసారి పోటీకి సై అంటున్నారు.

నియోజకవర్గం : కాకినాడ రూరల్

పార్టీ : జనసేన
అభ్యర్థి పేరు : పంతం వెంకటేశ్వరరావు (నానాజీ)
తండ్రి : పంతం సుబ్బారావు,
వయస్సు : 62
విద్యార్హతలు : డిగ్రీ
కులం : కాపు సామాజికవర్గం
భార్య పేరు : అరుణ, పదో తరగతి
కుమారుడు పేరు : పంతం సందీప్, బీటెక్, ఎంబీఏ
వ్యాపారం : రియల్ ఎస్టేట్
స్వగ్రామం : గెద్దనాపల్లి, కిర్లంపూడి మండలం
నివాసం : గొడారిగుంట, కాకినాడ

రాజకీయ నేపథ్యం : కాంగ్రెస్ పార్టీలో కాకినాడ సిటీ అధ్యక్షుడుగా, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడుగా, ఏపీసీసీ కార్యదర్శిగా పనిచేశారు. సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా పనిచేశారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి కాకినాడ సిటీ తరఫున పోటీ చేసి ఓటమి చెందారు. జనసేనలో 2018లో చేరారు. ఆ పార్టీ రాష్ట్ర పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులుగా, కాకినాడ రూరల్ ఇన్‌చార్జిగా పనిచేస్తున్నారు. 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాకినాడ రూరల్ నుంచి జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీచేసి 39,247 ఓట్లు సాధించారు.

నియోజకవర్గం : కొత్తపేట

పార్టీ : తెలుగుదేశం
అభ్యర్థి పేరు : బండారు సత్యానందరావు
తల్లిదండ్రులు : దివంగత బుల్లిసత్యం, చంద్రావతి
వయస్సు : 59
స్వగ్రామం : వాడపాలెం, కొత్తపేట మండలం
కులం : కాపు
విద్యార్హత : బీకాం
భార్య : కమలారాణి
పిల్లలు : సందీప్, సంజీవ్, రమ్య

రాజకీయ నేపథ్యం : 1982లో నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీలో రాజకీయ జీవితం ప్రారంభించి పలు పార్టీ పదవులు అలంకరించారు. 1989లో శాసనసభ ఎన్నికలకు టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి ఓటమి చెందారు. 1994, 1999లలో టీడీపీ శాసనసభ్యుడిగా విజయం సాధించారు. 2004లో స్వల్పతేడాతో ఓటమి చెందారు. 2009లో ప్రజారాజ్యం పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. అలాగే 2014లో టీడీపీ ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి చెందారు. 2019లో టీడీపీ తరుఫు పోటీ చేసి ఓటమి చెందారు. 2024లో 8వ సారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారు. శాసనసభ్యుడిగానే కాకుండా అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్‌గా, ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యునిగా, పీఆర్పీ శాసనసభ ఉపనాయకుడిగా పనిచేశారు.

నియోజకవర్గం : రాజమహేంద్రవరం సిటీ

పార్టీ : తెలుగుదేశం
అభ్యర్థి పేరు : ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు)
తండ్రి పేరు : ఆదిరెడ్డి అప్పారావు మాజీ ఎమ్మెల్సీ.
తల్లి పేరు : వీరాఘవమ్మ,రాజమహేంద్రవరం మాజీ మేయర్
భార్య పేరు : ఆదిరెడ్డి భవాని, ప్రస్తుత సిటీ ఎమ్మెల్యే
కుమారుడు : ఆదిరెడ్డి జయేష్‌నాయుడు (8వ తరగతి)
విద్యార్హతలు : బీఈ (మద్రాస్ యూనివర్సిటీ)

రాజకీయ నేపథ్యం : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, రాజమహేంద్రవరం నియోజకవర్గ ఇన్‌చార్జి. రాజమహేంద్రవరం నగరం కేంద్రంగా పార్టీ కార్యక్రమాలకు నాయకత్వం వహిస్తూ వస్తున్నారు. ఇటీవల జరిగిన మహానాడు, చంద్రబాబు అరెస్టు సమయంలో జరిగిన ఆందోళనలకు కీలకపాత్ర వహించారు.

సామాజిక సేవలు : భవాని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఏడాదికి వంద మంది పేద విద్యార్థులకు చదువు నిమిత్తం ఆర్థిక సాయం చేయడం, పేదలు అధికంగా నివసించే ప్రాంతాల్లో ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించడం, పేద క్రీడాకారులకు క్రీడా పరికరాల కోసం ఆర్థిక సాయం, మొబైల్ అన్నా క్యాంటీన్లు నగరంలో పలుచోట్ల ఏర్పాటుచేసి పేదలకు భోజనాలు పెట్టడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

నియోజకవర్గం : రాజానగరం

పేరు : బత్తుల బలరామకృష్ణ
తండ్రిపేరు : బత్తుల గంగారావు
స్వస్థలం : గాదరాడ, కోరుకొండ మండలం
కులం : ఓసీ(కాపు)
వయసు : 49
చదువు : 10వ తరగతి , బి.కాం (డిస్కంటిన్యూ)
భాషలు : తెలుగు, ఇంగ్లీషు
భార్య : బత్తుల వెంకటలక్ష్మి, ఎంపీటీసీ
కుమార్తెలు : బత్తుల ప్రత్యూషదేవి, బత్తుల వందనాంబిక వివాహిత, వ్యాపారం
అల్లుడు : తోట పవన్‌కుమార్, వ్యాపారవేత్త
కుమార్తె : బత్తుల వందనాంబిక(జీడీపు విద్యార్థి, భూస్వామి)

రాజకీయ నేపథ్యం: రాజానగరం జనసేన అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ రాజకీయాలకు కొత్త. సెక్యూరిటీ ఏజెన్సీ నిర్వహిస్తూ వివిధ వ్యాపారాల్లో ఉన్నారు. కోరుకొండ మండలం గాదరాడకు చెందిన ఆయన ఒకే ప్రాంగణంలో 54 దేవాలయాలను నిర్మించి ఆధ్యాత్మికవేత్తగా పేరు తెచ్చుకున్నారు. ఓంశక్తి పీఠం నిర్వహిస్తున్నారు. గతఎన్నికలలో వైసీపీకి పనిచేశారు. తర్వాత ఆయన సతీమణి వైసీపీ తరఫున ఎంపీటీసీగా గెలిచారు. కానీ తర్వాత వైసీపీ నేతలతో విభేదాలవల్ల జనసేనలో చేరి టిక్కెట్టు తెచ్చుకున్నారు.

రాజమహేంద్రవరంలో సీఎంఆర్ జ్యూయలరీ షోరూం ప్రారంభం


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న శ్రీఘాకోళపు తదితరులు

రాజమహేంద్రవరం, కల్చరల్, ఫిబ్రవరి 24: సీఎం ఆర్ షోరూంలో నూరుశాతం బీఐఎస్ హాల్‌మార్క్ ఆభరణాలు లభిస్తాయని ప్రముఖ కాంట్రాక్టర్, బిల్డర్ శ్రీఘాకోళపు శివరామ సుబ్రహ్మణ్యం అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో అతిపెద్ద గ్రూప్ సీఎంఆర్ టెక్స్ టైల్స్ అండ్ జ్యూయలర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి తమ ఎక్స్‌క్లూజివ్ జ్యూయలరీ షోరూంను శనివారం రాజమహేంద్రవరం కందకం రోడ్‌లో ప్రారంభించారు. షోరూం ప్రారంభోత్సవ స్పెషల్ ఆఫర్‌గా గ్రాము బంగారంపై రూ.250 వరకు తగ్గింపు మార్చి 10వ తేదీ వరకు ఉంటుందని సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ తెలిపారు. సులభతరమైన బంగారం కొనుగోలు పథకం ఉందన్నారు. వ్యక్తిగత ఆర్డర్‌పై కస్టమర్స్ అభిరుచులకు అనుగుణంగా జ్యూయలరీ తయారు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో కంటిపూడి సర్వారాయుడు, ఆర్.సుబ్బరాజు, డీవీబీ.రాజు, చందన నాగేశ్వర్, చెరుకూరి వీర్రాజు, అక్కిన మునికోటేశ్వరరావు, చెరుకూరి కృష్ణాజీ, డాక్టర్ పద్మజ, కె.ప్రభాకర్ షోరూమ్ ప్రారంభోత్సవానికి హాజరయ్యారు.

ఆహ్లాదంగా భీమేశ్వరుని వసంతోత్సవం


సప్తగోదావరిలో త్రిశూల శ్రీచక్రస్నానంలో పాల్గొన్న భక్తులు

ద్రాక్షారామ, ఫిబ్రవరి 24: బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపు రం మండలం ద్రాక్షారామ భీమేశ్వరుడి కల్యాణోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి వసంతోత్సవం ఆనందోత్సాహంతో జరిగింది. ఆదేవిధంగా త్రిశూ ల, శ్రీచక్రస్నానం శాస్త్రోక్తంగా జరిగాయి. ఉదయం వేగాయమ్మపేట ఆస్థాన మండపంవద్ద నుంచి కల్యాణమూర్తులు మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి, లక్ష్మీ సమేత నారాయణ స్వామి, చండికా సమేత సూరేశ్వర స్వామివార్లను రథంపై ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం నిత్యపూజ, అర్చనలు జరిగాయి. తదుపరి మండపారాధన, నాకబలి పూజలు ఆగమ పండితులు దేవులపల్లి ఫణి రామకృష్ణ నిర్వహించారు. గ్రామోత్సవం అనంత రం వసంతోత్సవం జరిగింది. కల్యాణమూర్తులైన స్వామి,అమ్మవార్లకు వసంతాలు చల్లారు. అనంతరం అర్చక స్వాములు కల్యాణమూర్తులను చేతపట్టి వసంతాలు జల్లుకున్నారు. మంగళవాయిద్యాలకు అనుగుణంగా లయ బద్ధంగా నృత్యంచేస్తూ దండాడింపు, వసంతోత్సవం ఆహ్లాదంగా జరిగాయి. తదుపరి సప్తగోదావరినదిలో త్రిశూల, శ్రీచక్రస్నానం అర్చకస్వాములు జరిపారు. అధికసంఖ్యలో భక్తులు త్రిశూల, శ్రీచక్రస్నానం కార్యక్రమంలో పా ల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో పి.టి.వి.సత్యనారాయణ, అర్చకులు, సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా నరసన్న చక్రస్నానం

- చక్రపెరుమాళ్ స్వామికి ప్రత్యేక పూజలు, ● పోటెత్తిన భక్తజనసంద్రం




భక్తుల మధ్య చక్రపెరుమాళ్‌కు చక్రస్నానం నిర్వహిస్తున్న అర్చకులు

అంతర్వేది, ఫిబ్రవరి 24: బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా మాఘ పౌర్ణమి పురస్కరించుకుని శనివారం స్వామివారికి చక్రస్నానం నిర్వహించారు. ఉదయం 7గంటలకు ఆలయంవద్ద నుంచి అలంకార మండపంలో అర్చకుల పూజలందుకున్న స్వామివారు రుద్రరాజు బంగారమ్మ బహూకరించిన గరుడపుష్పక వాహనంపై గ్రామపురవీధుల్లో ఊరేగుతూ భక్తుల నృసింహనామ శరణాల మధ్య గ్రామోత్సవం నిర్వహించారు. స్వామివారి గ్రామోత్సవంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని పల్లకిలో సుదర్శన చక్రధారుడైన పెరుమాళ్ స్వామిని మంగళవాయిద్యాల నడుమ సముద్ర తీరానికి తీసుకువెళ్లారు. అక్కడ స్వామికి, చక్రపెరుమాళ్ స్వామికి ఆలయ ప్రధాన అర్చకులు పాణింగపల్లి శ్రీనివాసకిరణ్, పెద్దింటి జగన్నాథాచార్యులు, స్థానాచార్యులు వింజమూరి రామరంగాచార్యులు, వేదపండితులు చింతా వేంకటశాస్త్రి, పేరూరు ఉద్దండ పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్, ఫ్యామిలీ ఫౌండర్ కలిదిండి కుమారరామగోపాల రాజా బహదూర్, ఆలయ సహాయకమిషనర్ వి.సత్యనారాయణ, వలవల రాంబాబు, తహశీల్దార్ రమాకుమారి, డిప్యూటీ తహశీల్దార్ భాస్కర్, పోతురాజు శ్రీవేంకటకృష్ణ, ఎంపీపీ వీరా మల్లిబాబు, డీఎస్పీ రమణ, ఎస్‌ఐ ఎస్.రాము, వాహనకారులు, భక్తులు తదితరులు స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. తొలుత పేరూరు ఉద్దండ పండితుల శిరస్సుపై శ్రీ చక్రపెరుమాళ్‌ను ఉంచి సముద్ర స్నానం చేశారు. స్వామితో పాటు అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు, అగ్నికుల క్షత్రియులు పున్నమి స్నానాలు ఆచరించారు. మాఘ పౌర్ణమి కావడంతో సముద్ర తీరమంతా భక్తులతో కళకళలాడింది. జల్లుస్నానం రద్దు చేయడంతో వార్షికస్నానాలు చక్రపెరుమాళ్‌తో సముద్రంలోనే స్నానాలు ఆచరించారు. అనంతరం పూజలు అందుకున్న స్వామి, చక్రపెరుమాళ్‌ను వసంత మండపానికి అర్చకులు ఊరేగింపుగా తీసుకువెళ్లారు. స్వామికి నైవేద్యాలు సమర్పించి భక్తులకు ప్రసాదం పంచారు. రాత్రి అర్చకులు ధ్వజావరోహణ నిర్వహించారు.

నేడు స్వామివారి తెప్పోత్సవం

అంతర్వేది, ఫిబ్రవరి 24: అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామివారి కల్యాణోత్సవాల్లో భాగంగా చివరిరోజు ఆదివారం ఉదయం సుప్రభాతసేవ, తిరువారాధన, బాలభోగం, సాయంత్రం 5గంటలకు అప్పనపల్లి వాస్తవ్యులు దంతులూరి శివసుబ్రహ్మణ్యేశ్వరరావు వారిచే నిర్మితమైన పుష్పకవాహనంపై స్వామివారి గ్రామోత్సవం జరుగనుంది. సాయంత్రం 6 గంటలకు చివరి ఘట్టమైన శ్రీస్వామివారి తెప్పోత్సవం గ్రామచెరువులో మిరుమిట్లుగొలిపే విద్యుత్ దీపాలంకరణలతో చేసిన హంసవాహనంపై బ్రహ్మాండమైన బాజానంచా కాల్పులతో పెంప వాస్తవ్యులు గొట్టుముక్కల భీమరాజు సహకారంతో తెప్పోత్సవం నిర్వహిస్తారు. రాత్రి 8 గంటలకు తిరుమంజనములు, దర్బారుసేవ, పుణ్యాహవచనం, శ్రీపుష్పోత్సవం, చెంగోల విన్నపం, తీర్థగోష్ఠి, శ్రీస్వామివారి పవళింపు సేవతో ఉత్సవాలు ముగుస్తాయి.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

శ్రీమాతా కన్సల్టెన్సీ (రిజి)
కాకినాడ ఏరియాలలో ఉన్న స్థిరాస్తి తనఖా చేయించి ఇప్పించబడును మరియు స్థిరాస్తి తనఖా చేయించి ఇప్పు ఇవ్వకు బుబులు ఇప్పించాను కావలెను. సెల్: 98480 49875
AJD :144186

వధూ, వరులు కావలెను
సెల్ : 9848049875
AJD:144191

JOBS
కాకినాడ, సర్పవరం జంక్షన్ దగ్గర ఫుడ్ సెంటర్ నందు వంట మాస్టర్స్ వెజ్ & నాన్ వెజ్, హెల్పర్స్, గుమస్తాలు, బ్యాగ్స్ & చెరుకు రసం చేయుటకు బంక్స్, ఆటో డ్రైవర్స్ కావలెను. సెల్ : 99493 43008. Ajd37

WANTED
శ్రీనివాస ఆటోమొబైల్, కాకినాడ బజాజ్ ఆటో వర్క్‌షాపులో పనిచేయుటకు, సూపర్‌వైజర్లు మెకానిక్స్ కావలెను. సూపర్‌వైజర్లు & కంప్యూటర్ నాలెడ్జ్ తప్పనిసరి సెల్: 9989324111
AJD :183

CHANGE OF NAME
★ I, DATLA SAVITRI DEVI (Old Name), W/o. Datla Venkatapathi Raju, residing at D.No. 113-3-590, Flat No.S1, Sumanth Residency, Spinning Mill Colony-2, Lalacheruvu, Rajamahendravaram (Urban), East Godavari, Andhra Pradesh -533106. I have changed my name as DATLA SAVITHRI DEVI (New Name), W/o. Datla Venkatapathi Raju. Hereafter my name is DATLA SAVITHRI DEVI, W/o. Datla Venkatapathi Raju for all purposes.
AJV_11752

BUSINESS OFFER
★ తూర్పు గోదావరి జిల్లా పరిసర ప్రాంతాల్లో హిమాలయ క్వాలిటీ స్వీట్స్ వారి స్వచ్ఛమైన నేతి డ్రై ఫ్రూట్స్ మాడుగుల హల్వా సేల్స్ డీలర్స్ కావలెను. సంప్రు: 7731836996
AJV_183224

4 Lines CLASSIFIED Rs.230/- Only

ఘనంగా అంతర్‌జిల్లాల

ఖోఖో పోటీలు ప్రారంభం


వివిధ జిల్లాల ఖోఖో క్రీడాకారుల కవాతు ప్రదర్శన

సామర్లకోట, ఫిబ్రవరి 24: కాకినాడజిల్లా సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శనివారం సాయంత్రం 56వ ఆంధ్రప్రదేశ్ అంతర్‌జిల్లాల సీనియర్స్ ఖోఖో చాంపియన్ షిప్ పోటీలు ఉత్సాహభరితమైన వాతావరణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల నుంచి ఖోఖో క్రీడాకారులతో బాటూ ఉద్యోగుల సంఘం తరపున ఒకటి చొప్పున మొత్తం 14 జిల్లాల నుంచి 28 జట్లు వివిధ ప్రాంతాల నుంచి హాజరయ్యారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఖోఖో సంఘం ఆధ్వర్యంలో శనివారం నుంచి 3 రోజుల పాటు పగలు, ఫ్లడ్‌లైట్ల వెలుతురులో రాత్రి సమయాలలోనూ ఈ పోటీలు నిర్వహించనున్నట్లు టోర్నమెంట్ నిర్వహణ అధ్యక్ష, కార్యదర్శులు ఊబా జాన్ మోజెస్, కె. పట్టాభిరామంలు చెప్పారు. ఈపోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ఖోఖో సంఘం అధ్యక్షులు టీఎస్ఆర్‌కె ప్రసాదరావు, పోతుల సాయిబాబులతో బాటూ పెద్దాపురం వైసీపీ ఇన్‌చార్జి దవులూరి దొరబాబు, రాష్ట్ర లేబర్ సెల్ నాయకులు దవులూరి సుబ్బారావు, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ జీఅరుణ, పీఈటీ యార్లగడ్డ బంగార్రాజు, ఎం.వెంకటేశ్వర్లు, ఎండీవీ. ప్రసాద్, తదితర కౌన్సిలర్లు, వెటరన్ క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రారంభ వేడుకలలో భాగంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఖోఖో క్రీడాకారులతో చేసిన పతాక వందనను స్వీకరించారు.


హోరాహోరీగా సాగుతున్న ఖోఖో పోటీలు

భక్తజనసంద్రంగా సత్యదేవుడి సన్నిధి

- 7311 వ్రతాలు, రూ.70 లక్షల ఆదాయం


సత్యదేవుడి సన్నిధిలో వ్రతాలు ఆచరిస్తున్న భక్తులు

అన్నవరం, ఫిబ్రవరి 24: సత్యదేవుడి సన్నిధి శనివారం మాఘపౌర్ణమి పర్వదినం సందర్భంగా అశేష భక్తజనంతో పోటెత్తింది. శుక్రవారం రాత్రికే రత్నగిరికి చేరుకున్న భక్తులకు సౌకర్యవంతంగా ఉండేవిధంగా రద్దీని దృష్టిలో ఉంచుకుని రెండుగంటల నుంచి వ్రతాలు మూడుగంటల నుంచి సర్వదర్శనాలు ప్రారంభించారు. శనివారం ఒక్కరోజు 7311 వ్రతాలు జరగగా వివిధ విభాగాల ద్వారా సుమారు రూ.70లక్షల ఆదాయం సమకూరింది. రద్దీ నేపథ్యంలో అంత్రాలయ ప్రదక్షిణ దర్శనాలు నిలుపుదల చేశారు. ఎక్కడికక్కడ క్యూలైన్‌లలో భక్తులకు మంచినీటి సదుపాయం కల్పించారు. ఎండలు మండుతుండడంతో షామియానాలు పూర్తిస్థాయిలో లేక భక్తులు అవస్థలు ఎదుర్కొన్నారు. ఎప్పటికప్పుడు ఈవో రామచంద్రమోహన్ సమీక్షించారు.

జగ్గంపేట జనసేన ఇన్‌చార్జి పాఠంశెట్టి నిరసన


స్పృహతప్పి పడిపోయిన పాఠంశెట్టి

గోకవరం/ జగ్గంపేట, ఫిబ్రవరి 24: టీడీపీ జనసేన ఉమ్మడి జాబితాలో జగ్గంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే సీటును టీడీపీ జ్యోతుల నెహ్రూకు కేటాయించడంతో జగ్గంపేట జనసేన ఇన్‌చార్జి పాఠంశెట్టి సూర్యచంద్ర మనస్తాపానికి గురయ్యారు. తాను సామాన్యుడిగా పుట్టినందుకే సీటు నిరాకరణకు గుర య్యానని అన్నారు. తన చావుతో ఎమ్మెల్యే సీటు ఆశించే సామాన్య అభ్యర్థులకు కనువిప్పు కలగాలన్నారు. ఆయన తీసుకున్న నిర్ణయంలో భాగంగా జగ్గంపేట మండలం గూనాడ నుంచి కార్యకర్తలతో పాదయాత్ర చేసుకుంటూ గోకవరం మండలం అచ్యుతాపురం గ్రామంలో బలవన్మరణానికి పాల్పడతానంటూ తన భార్యతో కలిసి బయలుదేరారు. నా భార్య ఇష్టదేవత దుర్గమ్మ గ్రామంలో ఉండడంతో అక్కడ తనువు చాలిస్తానన్నారు. సూర్య చంద్ర తీసుకున్న నిర్ణయం చట్టవ్యతిరేకమంటూ పోలీసులు ఆయన పాదయాత్రను అడ్డుకునే ప్రయత్నం చేశారు. కానీ ఆయన పాదయాత్ర కొనసాగిస్తూ గోకవరం మండలం పెంటపల్లి వరకూ చేరుకున్నారు. అక్కడ ఆయన పాదయాత్ర అడ్డుకునేందుకు పోలీసులుచుట్టుముట్టారు. దీంతో ఆయన పక్కదారి గుండా అచ్యుతాపురం చేరేందుకు ప్రయత్నించారు. ఆ సమయంలో పోలీసులు.. ఆయనకు మధ్య జరిగిన పెనుగు లాటలో సూర్యచంద్ర స్పృహతప్పి పడిపోయారు. కార్యకర్తలు సపరిచర్యలు చేసిన కొద్దిసేపటికే మేల్కొని మాట్లాడారు. పవన్ కల్యాణ్ తన దేవుడంటూ కొనియాడారు. ఆయన తీసుకున్న నిర్ణయాన్ని శిరసా వహిస్తానన్నారు. కానీ 2019నుంచి తాను ప్రజల్లో తిరుగుతూ జనసేన పార్టీని ఎంతో బలోపేతం చేశాన న్నారు. కానీ సీటు నిరాకరణకు గురవడంతో తన ఆశయం నీరుగారిపోయిందన్నారు. అందుకే నా అంతిమ ఆమరణ దీక్షకు పూనుకోవడం జరిగిందన్నారు. పాదయాత్ర నేపథ్యంలో సుమారు 100 పోలీసులు పాదయాత్ర వద్ద బందోబస్తు నిర్వహిస్తున్నారు.

NOTICE NO. 37/2023-24 Dated 24.02.2024

Quotations are invited for 4 (Four) works i.e., Procurement of Medical Equipment in Community Health Centres (9 Nos) and area Hospitals (2 Nos) in Dr.B.R. Ambedkar Konaseema District. Details can be had from O/o The Executive Engineer, APMSIDC, Kakinada up to 04.03.2023.

EXECUTIVE ENGINEER, APMSIDC, Kakinada

కెనరా బ్యాంక్ Canara Bank | ప్రాంతీయ కార్యాలయం కాకినాడ, ఆంధ్రప్రదేశ్ | బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ క్రింద పేర్కొనబడిన ఖాతాదారులు, దిగువ తెలిపిన కెనరా బ్యాంక్ బ్రాంచ్‌లలో బంగారు నగలు తాకట్టు పెట్టి, ఋణం పొందిన క్రింది ఖాతాదారులు గడువు మీరినను, ఋణములు చెల్లించార్సిందిగా బ్యాంకు వారు పలుమార్లు కోరినను, వారు తమ బాకీలు చెల్లించలేదు. ఋణము బకాయి ఉన్నందున సదరు బంగారు నగలను మా బ్యాంకు ఆవరణలో తేది. 06.03.2024న బహిరంగ వేలము వేసి వారి పేరున ఉన్న బకాయిలు జమచేసుకొనబడును. [illegible]

క్ర.	ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు	స్థూల బరువు
	రాజానగరం బ్రాంచ్ (6182), తూర్పుగోదావరి జిల్లా, ఫోన్: 8332973941		
1	180049273006	[illegible], రాజానగరం, తూర్పుగోదావరి జిల్లా-533294	8.2 గ్రా
	కాకినాడ మెయిన్ బ్రాంచ్ (0626), కాకినాడ జిల్లా, ఫోన్: 8331015628		
2	626638002740	[illegible]	20.2 గ్రా
	[illegible] బ్రాంచ్ (13262), తూర్పుగోదావరి జిల్లా, ఫోన్: 9440905177		
3	180223575380	[illegible]	162.4 గ్రా

వేలం నియమనిబంధనలు: (1) వేలంలో పాల్గొనదలచిన వారు రూ. 10,000/- ధరావతు సొమ్మును సంబంధిత బ్రాంచ్‌లో చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును. [illegible] తేది 06.03.2024న సంబంధిత బ్రాంచ్ ఆవరణలో వేలం వేయబడును.

తేది:25.02.2024, ప్రదేశం: కాకినాడ | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ఏజెన్సీ సమాచారం

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై దృష్టి

● రాజకీయ పార్టీల అభిప్రాయాలను తీసుకున్న రంప సబ్‌కలెక్టర్

రంపచోడవరం, ఫిబ్రవరి 24: రాబోయే సాధారణ ఎన్నికల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల విషయంలో ఇప్పటి నుంచీ అధికారులు దృష్టి సారించారు. రెవెన్యూ-పోలీసు శాఖలు ఈ మేరకు సమీక్షలు నిర్వహించుకుని అత్యంత సమస్యాత్మకంగా, మావోయిస్టుల దుశ్చర్యలకు అనుకూలంగా ఉన్న మూడు పోలింగ్ కేంద్రాలను రంపచోడవరం సెగ్మెంట్లో గుర్తించారు. ఈ మేరకు రంపచోడవరం సబ్ కలెక్టర్ ప్రశాంతకుమార్ శనివారం తన కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల తోనూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల విషయంలో చర్చించారు. మావోయిస్టుల కారణంగా అత్యంత సమస్యాత్మకంగా వై.రామవరం మండలం బొడ్డగండి, చింతూరు మండలం పారకొండ, సుద్దగూడెం పోలింగ్ కేంద్రాలు గుర్తించారు. ఈ కేంద్రాలలో ఎన్నికలు నిర్వహించడం భారీ బందోబస్తు చర్యలతో కూడుకున్నది కావడం, అక్కడి నుంచి బ్యాలెట్ యంత్రాలను తరలించడం వంటి అంశాలు ప్రమాదకరంగా అధికారులు గుర్తించిన విషయాన్ని సమావేశంలో చర్చించారు. ఈ నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలను అక్కడి నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించే అవకాశాలను పరిశీలిస్తున్నామని, ఇందుకు రాజకీయ పార్టీ అభిప్రాయాల మేరకు ఎన్నికల సంఘానికి నివేదిస్తామని పేర్కొన్నారు. ఈ కేంద్రాలను తరలిస్తే అక్కడి నుంచి ఓటర్లు ఆయా కేంద్రాలకు తరలివచ్చే విషయంలో రవాణా చర్యలను ఎవరు తీసుకోవాలన్న అంశం కూడా చర్చకు వచ్చింది. ఇక పోలవరం ప్రాజెక్టు కారణంగా గోదావరి తీరం నుంచి నిర్వాసితులను ఇప్పటికే తరలించడంతో కొండమొదలు తదితర ప్రాంతాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను కూడా తరలించే అంశాన్ని కూడా చర్చించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం, జనసేన, వైసీపీ, కాంగ్రెస్, సీపీఎం తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో పెరిగిన ఉద్యోగ అవకాశాలు

చింతూరు, ఫిబ్రవరి 24 : ఏపీ నైపుణ్య అభివృద్ధి సంస్థ, చింతూరు ఐటీడీఏ సంయుక్తంగా ఈనెల 27న జాబ్‌మేళా కార్యక్రమం నిర్వహించనున్న విషయం తెలిసిందే. జాబ్‌మేళా ద్వారా మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పించేందుకుగాను అదనంగా మరో 6 కంపెనీలు ముందుకు వచ్చినట్లు ఐటీడీఏ పీవో కావూరి చైతన్య తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ప్రకటన విడుదల చేశారు. చింతూరు మన్యం పరిధిలోని యువతకు అత్యధిక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా చింతూరు ఐటీడీఏ చర్యలు చేపట్టిందన్నారు. ముందుగా ఎనిమిది కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకోగా తాజాగా మరో ఆరు కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. దీంతో ఇది మెగా జాబ్‌మేళాగా అవతరించినదని పీవో తెలిపారు. అభ్యర్థులు తమ పరిధిలో ఉన్నటువంటి సచివాలయాలలో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించామని, తద్వారా వారి అడ్మిట్ కార్డు ప్రింట్‌ని సచివాలయంలోనే పొందాల్సి ఉందన్నారు. అనంతరం ఈనెల 27న సంబంధిత జిరాక్షులను ఇంటర్వ్యూ నిర్వహణ కేంద్రమైన ఎర్రంపేట ఆదిమ గురుకుల పాఠశాలలో హాజరుకావాల్సి ఉందన్నారు.

ఏపీ జెన్కో ఉద్యోగస్తులకు అవగాహన సదస్సు

మోతుగూడెం, ఫిబ్రవరి 24: చింతూరు మండలం మోతుగూడెం ఏపీ జెన్కో అతిథిగృహం ఆవరణలో ఉద్యోగులకు శనివారం అవగాహన కల్పించారు. ఏపీ జెన్కో విద్యుత్ సౌధా విజయవాడ ఎండీ చక్రధర్‌బాబు ఆదేశాల మేరకు ఏపీ జెన్కో సూపరింటెండెంట్ పోలీస్ వనసరెడ్డి, ఏపీ జెన్కో విద్యుత్ విజయవాడ డీఎస్పీ చిరంజీవి గంజాయిపై అవగాహ సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజనీర్ బొడ్డు శ్రీధర్, సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ కె.వెంకటేశ్వరరావు, ప్లాంట్ మేనేజర్ బి.బాలకృష్ణ, డీఈటీ వరప్రసాద్, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ సూర్యమోహన్‌రావు, సీనరీ అకౌంట్ ఆఫీసర్ వరప్రసాద్, చింతూరు సీఐ గజేంద్ర, ఏపీ జెన్కో ఉద్యోగులు పాల్గొన్నారు.

'విద్యుత్ వైర్లతో జంతువులకు ఉచ్చు వేస్తే కఠినచర్యలు'

మోతుగూడెం, ఫిబ్రవరి 24: వై.రామవరం మండలం బొడ్డగండి పంచాయతీ పరిధిలోని మంగంపాడు గ్రామంలో ఏర్పాటుచేసిన అవగాహన సమావేశంలో డొంకరాయి ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ డొంకరాయి పోలీస్‌స్టేషన్ పరిధిలో పంట పొలాల్లోగానీ అడవుల్లోగానీ విద్యుత్ తీగలను పెట్టి అడవి జంతువులను వేటాడితే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.

'నాలుగేళ్లు చాకిరి చేసినా గుర్తింపు లేదు'

● వందనం కార్యక్రమంలో వలంటీర్ ఆవేదన

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 24: మండలంలోని జడ్డంగి గ్రామంలో శనివారం వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మిలు గ్రామవలంటీర్లను సత్కరించారు. ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ సభ ప్రాంగణానికి రాకముందే ఎమ్మెల్యే ధనలక్ష్మి వేదికపై ఉండగా ఓ వలంటీర్ స్టేజిపై మాట్లాడిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. వలంటీర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎస్.ధనలక్ష్మిని ఈసారి మరింత మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామని అన్నాడు. అలా మాట్లాడుతూనే ఎంత కష్టపడి పనిచేస్తున్నామో దానికి తగిన ప్రతిఫలం లేదని, నాలుగేళ్లుగా చాకిరీ చేస్తున్నా ఒక్క ఏడాది కూడా పనిచేసే వాళ్లను గుర్తించలేదని, ఆన్‌లైన్ రిపోర్టు ఆధారంగా ఇచ్చామని చెబుతున్నారని, ఆన్‌లైన్ రిపోర్టుకాదు గ్రౌండ్ లెవెల్ రిపోర్టు తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశాడు.

ఉత్కంఠగా తెలుగుదేశం తమ్ముళ్లు

● మల్లగుల్లాలు పడుతున్న ఆశావాహులు

రంపచోడవరం, ఫిబ్రవరి 24: రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం-జనసేన పొత్తులో భాగంగా తొలివిడతలో తెలుగుదేశం పెద్ద ఎత్తున అభ్యర్థులను ఖరారు చేయగా అరకు పార్లమెంటు పరిధిలోని రంపచోడవరం ఇంకా ఖరారు చేయకపోవడంతో ఇక్కడి దేశం తమ్ముళ్లు తీవ్ర ఉత్కంఠకు లోనవుతున్నారు. అరకు పార్లమెంటు పరిధిలో ఏడు సెగ్మెంట్లకుగానూ కురుపాం, పార్వతీపురం, సాలూరు, అరకు స్థానాలకు అభ్యర్థులను దేశం అధినేత ప్రకటించారు. ఇంకా రంపచోడవరం, పాడేరు, పాలకొండ సెగ్మెంట్లపై ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. పొత్తులో భాగంగా అరకు పార్లమెంటు పరిధిలో జనసేనకుగానీ, ఒకవేళ బీజేపీతో పొత్తు ఖరారైతే బీజేపీకిగాని ఇవ్వాల్సిన స్థానాల కోసమే వీటిని మిగిల్చారా లేక ఈ స్థానాల విషయంలో చంద్రబాబు ఇంకా పలు కోణాల్లో విచారణ జరిపిస్తున్నారా అన్న చర్చ సాగుతోంది. ఒక వేళ బీజేపీతో పొత్తు ఖరారైతే అరకు పార్లమెంటు స్థానం బీజేపీకి ఇవ్వాల్సి వస్తుందన్న ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. అదే జరిగితే బీజేపీ పార్లమెంటు స్థానంతో పాటు పలు సెగ్మెంట్లను కూడా అడిగే అవకాశం కూడా ఉందన్న చర్చ సాగుతోంది. అదే జరిగితే మిగిల్చిన మూడు స్థానాల్లో కనీసం రెండైనా బీజేపీకి ఇవ్వాల్సి వస్తుందేమో అన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నియోజకవర్గంలో ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలతో పాటు పార్టీలోని పలువురు సీనియర్ నాయకులు, ఓ మాజీ మంత్రి కుమార్తె కూడా తమదైన శైలిలో మల్లగుల్లాలు పడుతున్నారు.

లైంగిక వేధింపుల కేసులో ఇద్దరికి జీవిత ఖైదు

చింతూరు, ఫిబ్రవరి 24 : చింతూరు మండలం మామిళ్లగూడెంనకు చెందిన ఇరువురు వ్యక్తులకు జీవిత ఖైదు శిక్షను పోక్సో ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి ఎల్.వెంకటేశ్వరరావు విధించినట్లు చింతూరు ఏఎస్పీ రాహుల్ మీనా తెలిపారు. శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏఎస్పీ తెలిపిన వివరాలు.. మామిళ్లగూడెంనకు చెందిన మిడియం రమేష్, ముచ్చిక లక్ష్మణరావులు అదే గ్రామానికి చెందిన ఇరువురు బాలికలపై అత్యాచార అఘాత్యానికి పాల్పడ్డారు. అంతేకాకుండా ఆ బాలికల్లో ఒకరిని హత్య చేసి ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించారు. మరో బాలిక వారి చెర నుంచి తప్పించుకొని ఇంటికి చేరుకుంది. అనంతరం జరిగిన ఉదంతాన్ని వారి కుటుంబీకులకు వివరించింది. దీంతో బాధిత కుటుంబీకులు 2019 ఆగస్టు 15న చింతూరు పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అప్పటి ఎస్ఐ లక్ష్మణుడు కేసు నమోదు చేయగా నాటి దర్యాప్తు అధికారి ఏఎస్పీ ఖాదర్ భాషా, నిందితులను అరెస్టుచేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ క్రమంలో పోక్సో న్యాయస్థానంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ పితాని శ్రీనివాసరావు ప్రాసిక్యూషన్ తరఫున బలమైన వాదనలు వినిపించారు. చివరకు అఘాత్యానికి పాల్పడిన ఆ ఇద్దరు వ్యక్తులకు జీవిత ఖైదు శిక్షను న్యాయమూర్తి విధించడం జరిగిందని ఏఎస్పీ తెలిపారు. అదే దశలో బాధిత కుటుంబానికి రూ.5లక్షలు నష్టపరిహారంగా చెల్లించాల్సిందిగా డీఎల్ఎస్ఏ రాజమండ్రి వారికి న్యాయమూర్తి ఆదేశించడం జరిగిందన్నారు. విలేకరుల సమావేశంలో సీఐ గజేంద్రకుమార్, ఎస్ఐ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన మహిళ ఆత్మహత్య

రంపచోడవరం, ఫిబ్రవరి 24: కుటుంబ కలహాలతో గిరిజన మహిళ శనివారం ఆత్మహత్యకు పాల్పడింది. మండలంలోని సిరిగిందలపాడు గ్రామానికి చెందిన కారం సంధ్య(23) కుటుంబంలో తగాదాల నేపథ్యంలో నిద్రమాత్రలు మింగి ఆత్మ హత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అనుమానస్పద మృతిగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టామని సీఐ వాసా వెంకటేశ్వరరావు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

ఆర్ట్స్ కళాశాలలో సైన్స్ దినోత్సవం

రాజమహేంద్రవరం అర్బన్, ఫిబ్రవరి 24: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థులకు క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. రసాయనశాస్త్ర విభాగాధిపతి టి.శ్రీనివాసరావు సైన్స్ ప్రాముఖ్యతను వివరించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. పోటీలకు సీహెచ్ రజని సమన్వయకర్తగా వ్యవహరించగా, రసాయనశాస్త్ర అధ్యాపకులు వెంకట్రావు, శ్రీధర్, బేబి నిర్మల, జాకోబ్, తేజస్విని, దుర్గా ప్రవీణ, శాంతకుమారి, పద్మజ, సత్యనారాయణ, మురళి, ప్రసాద్ పాల్గొన్నారు.

తెలుగు తమ్ముళ్ల సంబరాలు

» ఎమ్మెల్యే అభ్యర్థులను ఖరారు చేసిన టీడీపీ-జనసేన

» అనపర్తి నుంచి రామకృష్ణారెడ్డి, రాజమహేంద్రవరం సిటీ నుంచి ఆదిరెడ్డి వాసు, రాజానగరం నుంచి బత్తుల పేర్లు ఖరారు

» రెండు పార్టీల శ్రేణుల్లో ఎన్నికల జోష్

అనపర్తి, ఫిబ్రవరి 24: టీడీపీ-జనసేన తరఫున ఎమ్మెల్యే అభ్యర్థులను ఆయా పార్టీల అధినేతలు చంద్రబాబు, పవన్‌కల్యాన్ ప్రకటించడంతో తెలుగు తమ్ముళ్లు శనివారం సంబరాలు జరుపుకున్నారు. అనపర్తి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాజమహేంద్రవరం నుంచి ఆదిరెడ్డి వాసు, రాజానగరం నుంచి బత్తుల బలరామకృష్ణ పేర్లను ఖరారు చేశారు. దీంతో అనపర్తి నియోజకవర్గంలోని తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. కుతుకులూరులో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న నల్లమిల్లి వద్దకు చేరుకున్న ఉమ్మడి శ్రేణులు అభినందనలతో ముంచెత్తారు. రామకృష్ణారెడ్డితో కేక్ కట్ చేయించారు. భారీగా బాణసంచా కాల్చారు. యువత ప్రతినిధులు ఆయనను భుజాల పైకెత్తుకుని హర్షధ్వానాలు చేశారు. అనంతరం కుతుకులూరు చేరుకున్న జనసేన ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రామకృష్ణారెడ్డితో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిరసపల్లి నాగేశ్వరరావు, సత్తి దేవదానరెడ్డి, తమలం పూడి సుధాకరరెడ్డి, కర్రి వెంకటరామారెడ్డి, తేనెల శ్రీనివాస్, గొలుగూరి రామ భాస్కరరెడ్డి ఉన్నారు.

రంగంపేట: వడిశలేరులో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ల గోవింద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి స్వీట్స్ పంచారు. కార్యక్రమంలో మాచిన వెంన్నదొర, పోతుల వెంకట్రాజు, నిమ్మలపూడి కాటన్, నలమాటి సత్తిబాబు, ఉప్పలపాటి బుల్లిదొర, చిరుకూరి మురళి పాల్గొన్నారు.

నెహ్రూతోనే నియోజకవర్గ అభివృద్ధి

గోకవరం, ఫిబ్రవరి 24: మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతోనే జగ్గంపేట నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని టీడీపీ నాయకులు



గోకవరంలో సంబరాలు జరుపుకుంటున్న టీడీపీ నాయకులు

అన్నారు. టీడీపీ-జనసేన జగ్గంపేట అభ్యర్థిగా జ్యోతుల నెహ్రూ పేరు ప్రకటించడంపై మండల కేంద్రమైన గోకవరంలో తెలుగు తమ్ముళ్ళు సంబరాలు జరుపుకున్నారు. ముందుగా రాణా సెంటర్ సమీపంలోని కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, మిఠాయిలు పంచిపెట్టారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఆశయాల మేరకు సైకో పాలనను తరిమి కొట్టేందుకు శాయశక్తులా పోరాడతామన్నారు. కార్యక్రమంలో మంగరౌతు రాము, పాలూరి బోస్, బత్తుల సత్తిబాబు, గాజింగం సత్తిబాబు, గునుపే భరత్, పులపర్తి బుజ్జి, చింతల రామకృష్ణ, మండిగ బాలాజీ పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంలో అంబరాన్నంటిన సంబరాలు



రాజమహేంద్రవరంలో ఆదిరెడ్డి వాసును భుజాలపై మోస్తున్న పార్టీ శ్రేణులు

రాజమహేంద్రవరం సిటీ, ఫిబ్రవరి 24: ఎన్నికల రణరంగంలో ఆదినీతిపై యుద్ధానికి తాను సిద్ధమని రాజమహేంద్రవరం సిటీ టీడీపీ అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు.టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌లు సంయుక్తంగా శనివారం రాజమహేంద్రవరం సిటీ అభ్యర్థిగా ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేరు ప్రకటించారు. ఈ నేపథ్యంలో నగరంలో టీడీపీ శ్రేణులు సంబరాలు అంబరాన్నంటాయి. తిలక్ రోడ్డులోని పార్టీ కార్యాలయానికి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు చేరుకుని బాణసంచా కాల్చారు. వాసును యువత భుజాలపై ఎత్తుకుని రాజమండ్రి గెడ్డ.. ఆదిరెడ్డి అడ్డా, కమీషన్ స్టార్‌పై గెలుపు ఆదిరెడ్డిదే, చంద్రబాబు సీఎం కావడం ఖాయమంటూ నినాదాలు చేశారు. కేక్ కట్ చేయించి వేడుక నిర్వహించారు. అనంతరం అక్కడకు చేరుకున్న మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ఆనందం వ్యక్తం చేసి కుమారుడు వాసుకు కేక్ తినిపించారు. వాసును టీడీపీ ఎస్సీసెల్ నగర అధ్యక్షుడు చాపల చిన్నరాజు, మాజీ కార్పొరేటర్లు కడలి రామకృష్ణ, మొకమాటి సత్యనారాయణ, రఫిక్ రాజా, బొమ్మనమైన శ్రీనివాస్, నాయకులు అగురు ధనరాజు, దాస్యం ప్రసాద్, మాలే విజయలక్ష్మి, మీసాల నాగమణి, నగర అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ, కప్పల వెలుగుకుమారి, కానేటి కృపామణి, ద్వారా పార్వతిసుందరి, జీవీవీ సత్యరమణి, కూరాకుల తులసీ అభినందించారు.

అత్యధిక మెజార్టీతో గెలుపొందుతాం: బత్తుల



అనపర్తి: కుతుకులూరులో నల్లమిల్లిని భుజాలపై మోస్తున్న యువత

కోరుకొండ, ఫిబ్రవరి24: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాజానగరం నియోజకవర్గం నుంచి ప్రత్యర్థి వైసీపీకి డిపాజిట్లు సైతం గల్లంతయ్యే విధంగా అత్యధిక మెజార్టీతో గెలుపొందుతామని జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. టీడీపీ, జనసేన అధినేతలు రాజానగరం నియోజకవర్గ అభ్యర్థిని ప్రకటించిన అనంతరం కోరుకొండ జనసేన పార్టీ కార్యాలయం కోలాహలంగా నిండిపోయింది. జనసైనికులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ తనకు టిక్కెట్ లభించడం జనసేన పార్టీలో సామాన్యుడునికి లభించిన అరుదైన గౌరవం అన్నారు. జనసేన పార్టీలోకి వచ్చిన క్షణం నుంచి ఇప్పటి వరకు తాను, తన భార్య వెంకటలక్ష్మి, ఇద్దరు కుమార్తెలు, అల్లుడు పార్టీ కోసం అహర్నిశలు కష్టబడ్డామన్నారు. తమ కష్టాన్ని పవన్‌కల్యాణ్‌గుర్తించారన్నారు. జనసేన, టీడీపీ నాయకుల కార్యకర్తల సమిష్టి కృషితో అందరిని కలుపుకుని ముందుకు వెళతామన్నారు.

బత్తులకు భారీ మెజార్టీకి కృషిచేద్దాం: బీవీఆర్

జనసేన-టీడీపీ అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ విజయానికి ఉమ్మడి కార్యాచరణతో భారీ మెజార్టీ కోసం సమిష్టి కృషి చేద్దామని టీడీపీ ఇన్‌చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. ఈ మేరకు శనివారం టీడీపీ కార్యాలయంలో బత్తులను ఆయన సత్కరించి అభినందనలు తెలిపారు. రాజానగరంలో ఒక్క టీడీపీ ఓటు కూడా పక్కకు వెళ్ళకుండా చూసే బాధ్యత తనదన్నారు. ఈ సందర్భంలో బత్తుల బలరామకృష్ణ, కోరుకొండ టీడీపీ కార్యాలయంలో బొడ్డు వెంకటరమణచౌదరిని, ఇతర టీడీపీ సీనియర్ నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంలో బలరామకృష్ణ, వెంకటలక్ష్మి దంపతులు వెంకటరమణచౌదరిని సత్కరించారు. సమావేశంలో టీడీపీ నాయకులు కంటే నాగ కేశవరావు, రొంగల శ్రీనివాస్, అడపా వీరబాబు, గాదరాడ సర్పంచ్ దూది కాంతారావు, కందుల నాయుడు తదితరులు పాల్గొన్నారు.



కోరుకొండలో బీవీఆర్ చౌదరిని సత్కరిస్తున్న బత్తుల దంపతులు

ప్రజారోగ్యంతో ఆటలాడితే ఉపేక్షించం

» విజిలెన్స్ ఎస్పీ సుబ్బారెడ్డి.. ఓ రెస్టారెంట్‌పై కేసు

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): ప్రజారోగ్యంతో ఆటలాడితే ఉపేక్షించేది లేదని విజిలెన్స్ ఎస్పీ కేఎస్ఎస్‌వీ సుబ్బారెడ్డి హెచ్చరించారు. ఆహార పదార్థాల విక్రయాలపై నిఘా ముమ్మరం చేశామని, కఠిన చర్యలు తప్పవన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నాసిరకం, కల్తీ సరుకులతో ఆహార పదార్థాలను తయారు చేసి విక్రయిస్తున్న హోటల్స్, రెస్టారెంట్లలో సోదాలు కొనసాగుతా యన్నారు. వంటకు వినియోగించే నూనెలో టోటల్ పోలార్ కాంపౌండ్స్ మీటర్ రీడింగ్ 25 శాతం కంటే ఎక్కువగా ఉండడానికి వీల్లేదన్నారు. ఒకసారి వినియోగించిన నూనెను ఎక్కువసార్లు వాడ డం వల్ల ఆ శాతానికి మించిపోతుందని.అది ప్రజారోగ్యానికి హానికరమన్నారు. శనివారం హైపామ్స్ హాస్పిటాలిటీ ప్రైవేటు లిమిటెడ్ నిర్వహిస్తున్న జిరా హోటల్‌లో తనిఖీలు నిర్వహించా మన్నారు. గడువు ముగిసిన ఆహార పదార్థాలను గుర్తించామన్నారు. దీనిపై కేసు నమోదు చేశామన్నారు. చికెన్ థమ్ బిర్యానీ నమూనాలను సేకరించి విశ్లేషణ కోసం నాచారంలోని ఫుడ్



తనిఖీలు చేస్తున్న విజిలెన్స్ అధికారులు

ల్యాబ్‌కి పంపించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి,ఏవో భార్గవ్ మహేశ్, హెచ్‌సీ జీవానందం, కానిస్టేబుల్స్ లవకుమార్, శివ, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ రుక్కయ్య, లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ బాలాజీ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రాల జారీలో ఇబ్బంది కలిగించొద్దు

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): వివిధ ధ్రువీకరణ పత్రాల జారీలో ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ(డీఎల్ఎస్ఏ) చైర్‌పర్సన్ గంధం సునీత ఆదేశించారు. ఈ మేరకు ధ్రువీకరణ పత్రాల జారీపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీజే సునీత మాట్లాడుతూ ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశానుసారం ప్రభుత్వాధికారులు, ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడంలో భాగంగా జనన, మరణ, వివాహ, ఆదాయ, కుల తదితర ధ్రువీకరణ పత్రాల ప్రాముఖ్యతను వివరిస్తున్నామన్నారు. ధ్రువీకరణపత్రాలు లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. ఈ విషయంలో ఎలాంటి న్యాయ సహాయం అవసరమైనా డీఎల్ఎస్ఏలను సంప్రదించాలని సూచించారు. జనన, మరణాల నమోదు చట్టం-1969, ఆంధ్రప్రదేశ్ జనన మరణ నిబంధనల నమోదు చట్టం-1999పై రెండో అదనపు సీనియర్ సివిల్ జడ్జి బి.పద్మ అవగాహన కల్పించారు. జనన, మరణ, వివాహ నమోదు ప్రక్రియను ఎంహెచ్‌వో డాక్టర్ ఏ.వినూత్న, సబ్ రిజిస్ట్రార్ కె.కమలప్రియ తెలిపారు. అనంతరం పారా లీగల్ వలంటీర్లకు శిక్షణా కార్యక్రమం జరిగింది. అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ వి.లియం శేరి మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం, లీగల్ సర్వీసులు ప్రజలకు చేరువ కావడంలో పారాలీగల్ వాలంటీర్ల పాత్రను వివరించారు. కార్యక్రమంలో మునిసిపల్, పంచాయతీ, రిజిస్ట్రేషన్ల శాఖల అధికారులు, డ్వాక్రా మహిళలు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడు ఆదినారాయణ మృతి

రాజానగరం, ఫిబ్రవరి 24: మండలంలోని పల్లకడియం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు గుత్తుల ఆదినారాయణ(43) శనివారం మృతిచెందారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించే ఆదినారాయణ ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో రాజమహేంద్రవరంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతిచెందారు. ఈయన భార్య గుత్తుల సుబ్రహ్మణ్యేశ్వరి గ్రామ సర్పంచ్‌గా పనిచేశారు. ఆయన హఠాన్మరణం పట్ల టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి, నాయకులు గంగిశెట్టి చంటిబాబు, కందుల బాబూరాయుడు, మద్దిరెడ్డి చినవెంకటేశ్వరరావు తదితరులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

కొంకుదురులో ధ్వజస్తంభ ప్రతిష్ఠ

బిక్కవోలు, ఫిబ్రవరి 24: కొంకుదురు బుడతల మామిడి వద్ద వున్న శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయార్చకులు చిన్నం వీరభద్రారెడ్డి సుధారెడ్డి దంపతులతో ప్రత్యేక పూజలు, హోమాలు జరిపించి పూర్ణాహుతితో కార్యక్రమాలు ముగించారు. పూర్ణాహుతిలో గ్రామానికి చెందిన ప్రముఖ సినీ దర్శకులు ఎస్వీ కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

శెట్టిబలిజలను గౌడలుగా ఉచ్చరించొద్దు

● మమ్మల్ని 1922లో శెట్టిబలిజలుగా గుర్తించారు

● శెట్టిబలిజ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సానబోయిన



సమావేశంలో మాట్లాడుతున్న సానబోయిన

రాజమహేంద్రవరం సిటీ, ఫిబ్రవరి 24: కొన్ని ప్రసార మాధ్యమాలు కావాలనే శెట్టిబలిజలను గౌడగా ఉచ్చరిస్తున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని శెట్టిబలిజ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సానబోయిన రామారావు అన్నారు. రాజమహేంద్రవరం తిలక్‌రోడ్డులోని సంఘం కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 1922లో శెట్టిబలిజ పితామహుడు దొమ్మేటి వెంకటరెడ్డి తమ కులానికి శెట్టిబలిజగా గుర్తింపు తెచ్చారని చెప్పారు. అటుపై కుడుపూడి సూర్యనారాయణరావు రిజిస్ట్రేషన్ చేయించారని చెప్పారు. శెట్టిబలిజలను గౌడలుగా ఉచ్చరించి ప్రసార మాధ్యమాల్లో చూపించడాన్ని తప్పుపట్టారు. సమావేశంలో సంఘం నాయకులు గుత్తుల సుబ్రహ్మణ్యం, బత్తిన ఏడుకొండలు, బత్తిన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్యలో ముగిసిన క్రీడోత్సవాలు

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): మోరంపూడిలోని శ్రీచైతన్య క్యాంపస్‌లో గత నాలుగు రోజులుగా జరుగుతున్న క్రీడోత్సవాలు శనివారం ముగిశాయి. ఉదయం 8.30గంటలకు క్రీడాకారులు అందజేసిన కాగడాతో రీజనల్ ఇన్‌చార్జులు రామాంజనేయులు, ఉదయ్ శంకర్ వేదికకు దగ్గరలోని క్రీడాజ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రిన్సిపాల్ సౌజన్య మాట్లాడుతూ శ్రీచైతన్య విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలకు కూడా తగిన ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుతున్న ఎర్రా జ్యోతిక రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో ద్వితీయ స్థానం కైవసం చేసుకుందన్నారు. తొమ్మిదో తరగతి చదువుతున్న కిల్లిమి వర్షామాలినీదేవి ఆంధ్ర క్రికెట్ అసోసియేషనల్లో అండర్-15 విభాగంలో రాణించి అండర్-17 విభాగానికి ఎంపికైందన్నారు. అండర్-13లో వి.కృష్ణ శ్యామ్ కుమార్ దూసుకుపోతున్నారని చెప్పారు. వారందరికీ మెడల్స్ సర్టిఫికెట్స్ అందజేశారు. క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులను విద్యా సంస్థల డైరెక్టర్ బొప్పన సీమ, ఏజీఎం ఎంవీ సురేశ్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ నవ్య, జీవీఎస్ఎన్ శర్మ పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు పరిశీలన

రాజానగరం, ఫిబ్రవరి 24: నాడు-నేడు పథకంలో భాగంగా మండలంలో పలు పాఠశాలల్లో ఫేజ్-1, ఫేజ్-2లో చేపట్టిన నిర్మాణ పనులను ఆంధ్ర ప్రదేశ్ ఎడ్యుకేషనల్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏపీఈడబ్ల్యూఐడీసీ)చైర్మన్ యనమల నాగార్జునయాదవ్ శనివారం పరిశీలించారు. నిర్మాణ పనులకు సంబంధించి నిధులు సక్రమంగా వినియోగించారా? లేదా?, మరమ్మతులకు గురయ్యాయా తదితర వాటిని పరిశీలించారు. ఈయన వెంట ఎంఈవో-2 జ్యోతిప్రసాద్, డీఈఈ జయకర్, జేఈ భీమశంకర్, సీఆర్పీ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

మార్గాని దంపతులకు సత్కారం

కడియం, ఫిబ్రవరి 24: టీడీపీ రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు మార్గాని సత్యనారాయణ, లక్ష్మి దంపతులు వారి స్వయనిధులతో కడియపులంక గ్రామంలో కుంతీదేవి ఆలయం నిర్మించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ, స్థానిక పెద్దలు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో శీలం గోపాలం, కోలాటి రాజా, చీకట్ల మాచరయ్య, ఎడ్ల నరేష్, చినరాంబాబు, చీకట్ల చంటి, అరుగుల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

టీడీపీ-జనసేన సభను విజయవంతం చేయండి

అనపర్తి, ఫిబ్రవరి 24: ఈనెల 28వ తాడేపల్లిగూడెం సమీపంలోని ప్రత్తిపాడులో జరిగే టీడీపీ-జనసేన బహిరంగ సభను విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని కుతుకులూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారిద్దరూ మాట్లాడారు. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ 28న జరిగే సభలో ఇద్దరు నాయకులు ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్నారన్నారు. సభకు వెళ్లేందుకు ప్రణాళికలు రూపొందించుకునేందుకు ఆదివారం మధ్యాహ్నం బిక్కవోలు మండల బలభద్రపురంలోని ఎస్ఎన్ఆర్ కల్యాణ మండపంలో టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నామన్నారు. మర్రెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ సభ విజయవంతానికి జనసైనికులు అధిక సంఖ్యలో రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిరసపల్లి నాగేశ్వరరావు, సత్తి దేవదానరెడ్డి, తమలంపూడి సుధాకరరెడ్డి, భాస్కరరెడ్డి, కర్రి వెంకటరామారెడ్డి, సూర్రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, రావాడ నాగు పాల్గొన్నారు.

శేషవాహనంపై అనంత పద్మనాభుడి గ్రామోత్సవం

కోరుకొండ, ఫిబ్రవరి 24: లక్ష్మీనరసింహస్వామి అధ్యయనోత్సవాల్లో భాగంగా ఐదో రోజు శనివారం రాత్రి శ్రీ భూ సమేత అనంత పద్మనాభ స్వామికి శేష వాహనంపై గ్రామోత్సవం చేశారు. మేళతాళాలు, మంగళవాయిద్యాలు, మంత్రోచ్చరణల మధ్య స్వామి గ్రామోత్సవం కన్నుల పండువగా జరిగింది. నరసన్న స్వామి అధ్యయనోత్సవాలు చివరిరోజు కొండపైన స్వామి వారికి ఉదయం సాయంత్రం ప్రత్యేక సేవాకాలం, తీర్థ బింది, ద్రవిడ ప్రబంధ పారాయణ జరిగాయి. కార్యక్రమంలో పరాసర లక్ష్మీనరసింహ భట్టర్, పరాసర రంగరాజభట్టర్, పరాసర రఘునాథ భట్టర్, అనువంశిక అర్చక, అధ్యాపక స్వాములు పాల్గొన్నారు.

హిందూవులంతా ఒకే తాటిపై ఉండాలి

బాల సుబ్రహ్మణ్యం ఆలయ ప్రతిష్ఠాపనకు కంబాల రూ.లక్ష విరాళం

గోకవరం, ఫిబ్రవరి 24: హిందూవులంతా ఒకే తాటిపై ఉంటూ, ఆధ్యాత్మిక భావనతో మెలగాలని విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన వ్యవస్థాపక అధ్యక్షుడు కంబాల శ్రీనివాసరావు అన్నారు. గొల్లప్రోలు మండలం దుర్గాడలో శనివారం జరిగిన నూతన బాల సుబ్రహ్మణ్యం ఆలయ ప్రతిష్ఠాపనలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు. ప్రతి రోజూ దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం బాల సుబ్రహ్మణ్యం ఆలయాభివృద్ధికి ఆయన రూ.లక్ష విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో రామసేన సభ్యులు తామర్ల రాంబాబు, మామిడి అయ్యప్ప, ఇనగోటి బాపన్నదొర, వరసాల ప్రసాద్, వల్లూరి జగన్నాధశర్మ, ఉంగరాల ఆదివిష్ణు పాల్గొన్నారు.

పాత వీరంపాలెంలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

రంగంపేట, ఫిబ్రవరి 24: మండలంలోని పాత వీరంపాలెంలో శనివారం టీడీపీ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. నల్లమిల్లి మహాలక్ష్మి ఇంటింటికీ మినీ మేనిఫెస్టోలో సూపర్‌సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆళ్ల గోవింద్, సీలపాల త్రిమూర్తులు, వెలుగుబంటి సత్తిబాబు, పూసల శ్రీనివాస్, ఉద్దండ్రావు శ్రీను, అడబాల వెంకటరావు పాల్గొన్నారు.

పేకాడుతున్న ఎనిమిది మంది అరెస్టు

బిక్కవోలు ఫిబ్రవరి 24: మండలంలోని పందలపాక గ్రామంలో పేకాట శిబిరంపై శనివారం రాత్రి దాడి చేసి ఎనిమిది మందిని అరెస్టు చేసినట్టు ఎస్ఐ బుజ్జిబాబు తెలిపారు. ముందుగా వచ్చిన సమాచారంతో దాడులు నిర్వహించగా ఎనిమిది మంది పట్టుబడ్డారని, వారి వద్ద నుంచి రూ.11,900 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

మురమండలో ఏడుగురు అరెస్టు

కడియం, ఫిబ్రవరి 24: మురమండలో ఓ నర్సరీలో పేకాడుతున్న ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేసి, వారి నుంచి రూ.34,460 నగదును స్వాధీనం చేసుకున్నట్లు కడియం ఎస్ఐ టి.కృష్ణసాయి తెలిపారు.

సినిమా గైడ్

(రాజమహేంద్రవరం)

శ్యామల	: ఊరుపేరు భైరవకోన
సూర్యామినీ	: ముఖ్యగమనిక, క్రాక్
సూర్యాప్యాలస్	: భ్రమయుగం
స్వామి	: ఈగల్
శివజ్యోతి	: అంబాజీపేట మ్యారేజీబ్యాండ్
అనుశ్రీ(సాయికృష్ణ)	: హనుమాన్
రాజా	: ఊరుపేరు భైరవకోన
అశోక	: ------
ఊర్వశి	: సిద్ధార్థ్‌రాయ్
రంభ	: యాత్ర-2, రాజధాని ఫైల్స్
మేనక	: మస్త్ షేడ్స్ ఉన్నాయిరా, లాల్‌సలామ్
అప్సర	: గుంటూరు కారం
కుమారి	: సుందరం మాస్టర్
వీఎస్ మహాల్(నామవరం)	: ఊరుపేరు భైరవకోన
మురళీకృష్ణ(ధవళేశ్వరం)	: భ్రమయుగం
వెంకటసూర్య(కడియం)	: సిద్ధార్థ్‌రాయ్
సత్యగౌరి (అనపర్తి)	: హనుమాన్
సూర్యశ్రీ (అనపర్తి)	: ఊరుపేరు భైరవకోన
ఫార్చ్యూన్ సినిమాస్(రాజానగరం)	: ఊరుపేరు భైరవకోన
రామకృష్ణ(కోరుకొండ)	: ఊరుపేరు భైరవకోన
గీతాసినిమాస్ (సీతానగరం)	: ఊరుపేరు భైరవకోన
శ్రీనివాస (గోకవరం)	: సైంధవ్
టీడీ సినీ మ్యాక్స్ (గోకవరం)	: ఊరుపేరు భైరవకోన
లలితామహల్(రంపచోడవరం)	: ఊరుపేరు భైరవకోన
నవయుగ(చింతూరు)	: సిద్ధార్థ్‌రాయ్





ఆదిరెడ్డి శ్రీనివాస్‌కి స్వీటు తినిపిస్తున్న తండ్రి అప్పారావు



నిమ్మకాయల చినరాజప్ప, పెద్దాపురం | వేగుళ్ల జోగేశ్వరరావు, మండపేట | జ్యోతుల నెహ్రూ, జగ్గంపేట | బండారు సత్యానందరావు, కొత్తపేట | నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి | దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు), ముమ్మిడివరం | పంతం నానాజీ, కాకినాడ రూరల్ | ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజమహేంద్రవరం సిటీ | బత్తుల బలరామకృష్ణ, రాజానగరం | యనమల దివ్య, తుని | మహాసేన రాజేష్, గన్నవరం

పెద్దాపురంలో నిలిచిన అభివృద్ధి కొనసాగిస్తా : చినరాజప్ప

రెండు దఫాలు పెద్దాపురం నియోజకవర్గం నుంచి గెలుపొందా. మొదటి దఫాలో పెద్దాపురం నియోజకవర్గాన్ని వెయ్యి కోట్లతో అభివృద్ధి చేశా. రెండో దఫా గెలుపొందినా వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండడంతో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయింది. మూడో దఫా తిరిగి పెద్దాపురం నుంచే పోటీ చేసే అవకాశం ఇవ్వడం ఆనందంగా ఉంది. అదే రేపటి నుంచి ప్రచారంలో ప్రజలకు వివరించి గెలుపు సునాయాసం చేసుకుంటా.

మండపేట సీటు బాబు, పవన్‌కు బహుమతిగా ఇస్తా : వేగుళ్ల

మూడోసారి మండపేట నుంచి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి సీటును చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌కు బహుమతిగా ఇస్తా. మొదటి జాబితాలో తనకు చోటు దక్కడంపై ఆనందం వ్యక్తం చేశారు.తనను ఆదరించిన నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా.

జగ్గంపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా : జ్యోతుల నెహ్రూ

గతేడాది ఫిబ్రవరిలోనే చంద్రబాబు జగ్గంపేట వచ్చిన సందర్భంలోనే నన్ను అభ్యర్థిగా ప్రకటించారు. పవన్‌కల్యాణ్ ఆశీస్సులతో జగ్గంపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా.

8వ సారి కొత్తపేట నుంచి పోటీ : బండారు సత్యానందరావు

టీడీపీ కొత్తపేట అసెంబ్లీ సీటు కేటాయించిన చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌కు రుణపడి ఉంటా. 1989 నుంచి ఇప్పటి వరకూ 7 సార్లు అసెంబ్లీకి పోటీ చేసి మూడు సార్లు గెలిచా. ఇప్పుడు 8వ సారి ఎన్నికలకు సంసిద్ధంగా ఉన్నా. తెలుగుదేశం, జనసేన పార్టీల శ్రేణులతో కలిసి ఒక ప్రణాళికతో ముందుకు వెళతా. రాష్ట్రంలో జరుగుతున్న వైసీపీ అరాచకాలకు, అవినీతికి ప్రజలు ముగింపు పలికేందుకు ఎదురుచూస్తున్నారు. ప్రజలంతా టీడీపీ, జనసేన పార్టీ ఉమ్మడి ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు.

అనపర్తిలో జనసేన సహకారంతో విజయం సాధిస్తా : నల్లమిల్లి

తనపై నమ్మకంతో టికెట్ కేటాయించిన చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లకు కృతజ్ఞతలు.. అనపర్తిలో జనసేన సహకారంతో విజయం సాధిస్తా.రామకృష్ణారెడ్డి విజయానికి సంపూర్ణ మద్దతు అందజేస్తున్నామని జనసేన ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు అన్నారు.

ముమ్మిడివరంలో విజయం సాధిస్తా : దాట్ల

నాపై నమ్మకంతోనే టీడీపీ ముమ్మిడివరం టిక్కెట్ కేటాయించిన చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌కు కృతజ్ఞతలు. పార్టీలకతీతంగా అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు వెళతా. టీడీపీ, జనసేన నాయకులతో పనిచేసి విజయం సాధిస్తా.

కాకినాడ రూరల్‌లో సమన్వయంతో ముందుకు : పంతం నానాజీ

నాపై నమ్మకంతో కాకినాడ రూరల్ సీటును ఖరారు చేసిన పవన్‌కల్యాణ్, చంద్రబాబుకి కృతజ్ఞతలు.టీడీపీ-జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల్ని సమన్వయం చేసుకుంటూ ముందుకెళతాం.నియోజకవర్గంలో అసాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు కృషి చేస్తా. కాగా పొత్తులో టిక్కెట్ సాధించిన నానాజీని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మిసత్యనారాయణ దంపతులు అభినందించారు. పార్టీ ఆదేశాల మేరకు సహకరిస్తామన్నారు.

రాజమహేంద్రవరాన్ని టీడీపీ కంచుకోటగా చేస్తా : ఆదిరెడ్డి వాసు

చంద్రన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటా. ఈ ఎన్నికల్లో వార్ వన్ సైడ్ కాబోతుంది. భరత్ కాదు కాదా అటువంటి వాళ్ళు వందమంది ఉన్నా వైసీపీకి డిపాజిట్లు కూడా రావు. రాజమహేంద్రవరాన్ని టీడీపీ కంచుకోటగా మారుస్తా. మాపై నమ్మకంతో ఈ రోజు నాకు సీటు ఇచ్చిన చంద్రబాబు, నారా లోకేశ్, పవన్ కల్యాణ్‌లకు కృతజ్ఞతలు.

రాజానగరంలో.. జన సైనికుడినే : బత్తుల బలరామకృష్ణ

జనసేనలో ఒక సామాన్య జనసైనికుడిగా పార్టీ కోసం అహర్నిశలు పనిచేశా. నిజాయితీగా పనిచేసిన కార్యకర్తలను పవన్‌కల్యాణ్ భుజాన ఎత్తుకుని మోస్తారు.నా విషయంలో అదే రుజువైంది.చంద్రబాబు, పవన్ రాజానగరం నియోజకవర్గానికి తన పేరు ప్రకటించడం ఆనందంగా ఉంది. రేపటి నుంచే ఉమ్మడి కార్యాచరణతో ముందుకెళతా.

తుని నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతా : యనమల దివ్య

పార్టీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటా. నా తండ్రి యనమల రామకృష్ణుడు అడుగుజాడల్లో ముందుకెళతా.తుని నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడతా. అవినీతి రహిత పాలనకు శ్రీకారం చుట్టి తుని నియోజకవర్గ ప్రజలకి సేవలందిస్తా.

గన్నవరం టిక్కెట్ ఊహించలేదు : మహాసేన రాజేశ్

ఎమ్మెల్యే టిక్కెట్ వస్తుందని.. ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడతానని కలలో కూడా అనుకోలేదు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన పి.గన్నవరం నియోజకవర్గానికి తనను టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం ఎంతో ఆనందంగా ఉంది. కలలో కూడా ఊహించని అవకాశం. సంతోషంగా ఉంది.18 మంది దళితులకు మొదటి జాబితాలోనే సీట్లు ఇచ్చి చంద్రబాబు తన గొప్పతనం చాటుకున్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం సామాన్యులకు ఇవ్వడం ఎంత గొప్ప విషయం. బడుగు బలహీన వర్గాలను ద్వేషించే జగన్మోహన్ రెడ్డిని ఓడించి 2024లో టీడీపీ, జనసేన జెండాను రెపరెపలాడిద్దాం. కాగా పొత్తు ధర్మంలో భాగంగా ఉమ్మడి అభ్యర్థి ఎవరైనప్పటికీ వారి విజయానికి కృషి చేస్తామని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గిడ్డి సత్యనారాయణ అన్నారు.



సామర్లకోటలో నిమ్మకాయల చినరాజప్పకు గజమాలతో అభినందన



(కాకినాడ - ఆంధ్రజ్యోతి) :

ఆసెంబ్లీ ఎన్నికల రణక్షేత్రంలో ఉమ్మడి తూర్పుగోదావరిలో బరిలోకి దిగనున్న అభ్యర్థుల జాబితాను టీడీపీ,జనసేన పార్టీలు ప్రకటించాయి. కొంత కాలంగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న జాబితాను ఎట్టకేలకు శనివారం ఉదయం అధికారికంగా వెల్లడించాయి.రకరకాల వడపోతలు, మదింపుల అనంతరం గెలుపుగుర్రాలను గుర్తించి సీట్లను ఖరారు చేశాయి.తొలివిడత జాబితాలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి మొత్తం 11 మంది అభ్యర్థులను ప్రకటించాయి. ఇందులో తొమ్మిది స్థానాల్లో టీడీపీ, రెండు చోట్ల జనసేన తమ అభ్యర్థుల పేర్లను వెల్లడించాయి. టీడీపీ ప్రకటించిన తొమ్మిది మంది అభ్యర్థుల్లో మండపేట, పెద్దాపురం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యేలు వేగుళ్ల, చినరాజప్పకు టికెట్లు ఖరారు చేశారు.జగ్గంపేట,ముమ్మిడివరం, కొత్తపేట, అనపర్తిలో మార్పులేవీ లేకుండా ప్రస్తుత ఇన్‌చార్జులైన నలుగురు మాజీ ఎమ్మెల్యేలకు సీట్లు ప్రకటించారు. తుని, రాజమహేంద్రవరం సిటీ, పి.గన్నవరం నియోజకవర్గాలకు పూర్తిగా కొత్త ముఖాలను సైకిల్ పార్టీ బరిలో దించింది.జనసేన ప్రకటించిన రెండు సీట్లలో రాజానగరం నుంచి బత్తుల బలరామకృష్ణ తొలిసారి పోటీ చేస్తున్నారు.ఇంకా 8 సీట్లలో అభ్యర్థుల ప్రకటన వాయిదా పడింది.రాజమహేంద్రవరం రూరల్ స్థానం దాదాపు టీడీపీకే ఖాయమైంది. రాజోలు నుంచి జనసేన పోటీ చేయనుంది.ఇంకా ఆరు సీట్లలో రంపచోడవరం మినహా మిగిలిన ఐదులో రెండు స్థానాల్లో జనసేన బరిలో దిగే అవకాశం ఉంది.

ఆదితూచి.. బేరీజు వేసి...

రాబోయే ఎన్నికల్లో వైసీపీ డబ్బు, మద్యం, అధికార బలంతో బరిలోకి దిగడానికి సన్నాహాలు చేసిన నేపథ్యంలో అధికార పార్టీని బలంగా ఢీకొని విజయబావుటా ఎగురవేసే సత్తా, సామర్థ్యం ఉన్న అభ్యర్థులను ఎంపిక చేయడానికి టీడీపీ, జనసేన పార్టీలు సుదీర్ఘ కసరత్తు చేశాయి.దీనిలో భాగంగా ప్రకటించబోయే అభ్యర్థి శక్తిసామర్థ్యాలతో పాటు ప్రజామోదం ఉండేలా పలు జాగ్రత్తలు తీసుకున్నాయి. ఒకవక్క అధికార వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జులను ఇప్పటికే ప్రకటించడంతో టీడీపీ కూటమిపై ఒత్తిడి పెరిగింది. అభ్యర్థులను ఇంకా ప్రకటించకపోవడంతో కొంత టెన్షన్ నెలకొంది. అయినా ఎక్కడా ఒత్తిడికి లోనవకుండా టీడీపీ తన అభ్యర్థులపై అన్నిరకాల మదింపులు చేసి గెలుపు గుర్రాలు అని నిర్ధారించుకుని ఎట్టకేలకు శనివారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో తొలి విడతలో 9 మంది అభ్యర్థులను ప్రకటించింది. ఇం దులో కాకినాడ పార్లమెంట్ పరిధిలో తుని, జగ్గంపేట, పెద్దాపురం సీట్లను, అమలాపురం పార్లమెంట్ స్థానం పరిధిలో ముమ్మిడివరం, పి.గన్నవరం, కొత్తపేట, మండపేట సీట్లను,రాజమహేంద్రవరం పార్లమెంట్ స్థానం పరిధిలో అనపర్తి, రాజమహేంద్రవరం సిటీ టికెట్లను టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించారు. ఈ తొమ్మిది మందిలో మండపేట, పెద్దాపురం స్థానాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలు వేగుళ్ల జోగేశ్వరరావు, చినరాజప్పకు మళ్లీ సీట్లు ఖాయం చేశారు. జగ్గంపేట నుంచి జ్యోతుల నెహ్రూ, ముమ్మిడివరం దాట్ల సుబ్బరాజు, కొత్తపేట బండారు సత్యానందం, అనపర్తి నుంచి రామకృష్ణారెడ్డికి తిరిగి సీట్లు ఖరారయ్యాయి. ప్రస్తుతం నియోజకవర్గ ఇన్‌చార్జులుగా కొనసాగుతున్న వీరంతా మాజీ ఎమ్మెల్యేలే. గత ఎన్నికల్లో వీరంతా పోటీ చేశారు. ఇదిలా ఉంటే తుని సీటును యనమల రామకృష్ణుడు తనయ దివ్యకు ఖాయం చేశారు. గతేడాది ఇప్పుడున్న ఇన్‌చార్జి యనమల కృష్ణుడుని తప్పించి ఆ స్థానంలో దివ్యను దించారు. పూర్తిగా ఈమె రాజకీయాలకు కొత్త. తొలిసారిగా అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. రాజమహేంద్రవరం సిటీ నుంచి ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ స్థానంలో ఆమె భర్త ఆదిరెడ్డి వాసుకు సీటు ప్రకటించారు. ఈయన కూడా తొలిసారిగా ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. గడచిన అయిదేళ్ల నుంచీ ఈయన నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు పర్యవేక్షిస్తున్నారు. ఈ దఫా తానే బరిలోకి దిగుతానని అధిష్ఠానాన్ని ఒప్పించి సీటు తెచ్చుకున్నారు. అమలాపురం పార్లమెంట్ స్థానం పరిధిలో పి.గన్నవరం సీటును మహాసేన రాజేష్‌కు ఖరారు చేశారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన ఈయన రెండేళ్ల కిందట టీడీపీలో చేరారు. అధికార పార్టీ అక్రమాలు, అరాచకాలపై పోరాడతారనే పేరు తెచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో గన్నవరం సీటు కేటాయించారు. వాస్తవానికి ఈ నియోజకవర్గానికి గడచిన మూడేళ్లుగా పూర్తిస్థాయి ఇన్‌చార్జి లేరు. ఈ నేపథ్యంలో టికెట్లు ఆశిస్తోన్న నేతలతో పార్టీ సమన్వయ కమిటీని నియమించింది.అయితే వీరి బలాబలాలపై ఐవీఆర్‌ఎస్ విధానంలో టీడీపీ సర్వే చేపట్టింది. అందులో భాగంగానే రాజేష్‌కు సీటు ఖాయం చేసింది. అయితే టీడీపీ ఆశావహులు కొందరు రాజేష్‌కు టిక్కెట్ ఇవ్వడంపై కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు. మరో పక్క జనసేన ఇద్దరు అభ్యర్థులను ప్రకటిం చింది. కాకినాడ రూరల్ నుంచి అందరూ ఊహించినట్టుగానే పంతం నానాజీ పేరును పవన్ ప్రకటిం చారు. ఈ సీటు జనసేనకు ఇచ్చే ఉద్దేశంతో టీడీపీ కూడా ఇక్కడ ఆశావహులకు ముందే విషయాన్ని వెల్లడించి జనసేనకు సహకరించేలా కొన్నేళ్ల కిందటే సంసిద్ధులను చేసింది. రెండో సీటుకు రాజానగరం నుంచి బత్తుల బలరామకృష్ణ పేరును ఖరారు చేశారు. ఈ సీటు కూడా జనసేనకు ఇవ్వడానికి టీడీపీ ముందే సిద్ధమైంది.ఈ నేపథ్యంలో రాజానగరం నుంచి తాము పోటీచేస్తున్నట్టు ఇప్పటికే జనసేన ప్రకటించింది.ఒకరకంగా చెప్పాలంటే శనివారం ప్రకటించిన ఉమ్మడి జాబితా అందరికీ పూర్తి ఆమోదయోగ్యమనే చెప్పాలి. మరోవక్క టిక్కెట్ల వెల్లడి సమయంలో చంద్రబాబు మాట్లాడుతూ తొలి విడతలో ప్రకటించిన అభ్యర్థుల విషయంలో ఎప్పుడూ లేనంత భారీ కసరత్తు చేశామని, నియోజకవర్గాల్లో వేలాది మంది ద్వారా అభిప్రాయ సేకరణ చేపట్టి గెలుపు గుర్రాలుగా భావించాకే పేర్లను ప్రకటిస్తున్నామని వివరించారు.

- ఉమ్మడి జిల్లాలో అభ్యర్థుల వెల్లడి
- టీడీపీ 9, జనసేన 2
- ఇద్దరు సిట్టింగ్‌లు, నలుగురు మాజీలు
- బరిలో నలుగురు కొత్తవారు
- కాకినాడ రూరల్‌కు నానాజీ
- 8 సీట్లలో అభ్యర్థుల ప్రకటన వాయిదా
- సీట్ల సర్దుబాటుపై కొనసాగుతున్న చర్చలు
- రాజమహేంద్రవరం రూరల్‌లో ఉత్కంఠ
- మరో 3 స్థానాల్లో జనసేన పోటీ

త్వరలో ఆ సీట్లలోను...

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మొత్తం 19 సీట్లకుగాను శనివారం 11 చోట్ల అభ్యర్థుల పేర్లు ఖరారయ్యాయి. ఇంకా ఎనిమిది స్థానాల్లో అభ్యర్థులు ఎవరనేది తేలాల్సి ఉంది. అయితే వీటిలో రాజోలు సీటు ఇప్పటికే జనసేనకు ఖాయమైంది. ఇక్కడి నుంచి అభ్యర్థి ఎవరనేది పవన్ కల్యాణ్ రెండు రోజుల్లో ప్రకటించనున్నారు. రాజమహేంద్రవరం రూరల్‌కు టీడీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, జన సేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్ పోటీ పడుతున్నారు.సీటు విషయంలో కొంత తర్జనభర్జన కొనసాగుతోంది. ప్రత్తిపాడు, పిఠాపురం, అమలాపురం, రామచంద్రపురం స్థానాల విషయంలో ఇరు పార్టీల సీట్ల సర్దుబాటు చర్చలు కొనసాగుతున్నాయి. వీటిలో రెండు చోట్ల పోటీ చేయాలని జనసేన భావిస్తున్నట్టు చెబుతున్నారు.ఇదే విషయమై పవన్ మాట్లా డుతూ జనసేన పోటీ చేసే స్థానాలపై రెండు రోజుల్లో ప్రకటన చేస్తామని పేర్కొన్నారు.త ద్వారా ఆ సీట్లు ఏవనేదానిపై స్పష్టత రానుంది.ఆ తర్వాత మిగిలిన సీట్లలో టీడీపీ అభ్యర్థుల పేర్లు ప్రకటించనున్నారు.కాకినాడ సిటీ, రంప చోడవరం సీట్లలో టీడీపీయే బరిలోకి దిగనుంది.

వైసీపీ గుండెల్లో రైళ్లు..

ఉమ్మడి జిల్లాలో అసెంబ్లీ సీట్లకు అభ్యర్థుల ఎంపికపై అధికార వైసీపీ ఆపసోపాలు పడుతోంది. ఇప్పటి వరకు ఐదు విడతల్లో జాబితాలు విడుదల చేసినా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సగం సీట్లలో కూడా అభ్యర్థులను ప్రకటించలేకపోయింది. కానీ టీడీపీ, జనసేనలు కాస్త ఆలస్యమైనా ఒకేసారి సగానికిపైగా స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించి స్పీడ్ పెంచాయి.దీంతో ఇప్పుడు వైసీపీ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఉమ్మడి అభ్యర్థుల ప్రకటన తర్వాత నియోజకవర్గాల్లో అలజడి రేగుతుందని భావించినా అదెక్కడా లేకపోవడంతో వైసీపీ కంగుతిన్నట్టయింది.

తొలి జాబితాలో ముగ్గురు

- రాజమహేంద్రవరం రూరల్ విషయంలో పీటముడి
- గోరంట్ల, దుర్గేష్ ఇద్దరికీ సీట్లిస్తామన్న చంద్రబాబు

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

టీడీపీ-జనసేన తొలి ఉమ్మడి జాబితాలో అనుకున్నవిధంగానే జిల్లాకు చోటు దక్కింది. జిల్లా ఏడు అసెంబ్లీ స్థానాలు ఉండగా, టీడీపీ నుంచి రాజమహేంద్రవరం సిటీ నుంచి ఆదిరెడ్డి వాసు, అనపర్తి నుంచి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఉమ్మడి అభ్యర్థులుగా ఖరారయ్యారు.రాజానగరం నుంచి బత్తుల బలరామకృష్ణ జనసేన అభ్యర్థిగా ఖరారయ్యారు.దీంతో జిల్లాలో అభ్యర్థుల విషయంలో కొంత టెన్షన్ తగ్గినట్టు అయింది. టీడీపీ , జనసేన నుంచి వీరికి పూర్తి మద్దతు లభించింది. టీడీపీ అధినేత నారాచంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కలిసి ప్రకటించిన తొలి ఉమ్మడి అభ్యర్థులకు జిల్లాలో రెండు పార్టీల నుంచి స్వాగతం లభించింది. ఇంకా జిల్లాలో రాజమహేంద్రవరం రూరల్, కొవ్వూరు, గోపాలపురం, నిడదవోలు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ఇందులో మరొకటి కచ్చితంగా జనసేనకు లభించే అవకాశం ఉంది. మిగతా మూడు చోట్ల టీడీపీ అభ్యర్థులే ఉంటారు.

గోరంట్ల, దుర్గేష్ ఇద్దరికీ పోటీ చేసే అవకాశం

రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలో అభ్యర్థుల కేటాయింపు పెద్ద పీటముడిగా ఉంది. టీడీపీ-జనసేన అధినేతలిద్దరికీ సవాల్‌గా మారింది. ఇక్కడ నుంచి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సిట్టింగ్ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి తిరిగి పోటీ చేస్తానని చెబుతున్న సంగతి తెలిసిందే. దీనికి కూడా ఓ కారణం ఉంది.గతంలో టీడీపీ అధినేత చంద్రబాబు సిట్టింగ్‌లందరికీ టికెట్లు ఇస్తామని ప్రకటించారు. అందులో భాగంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో నలుగురు ఎమ్మెల్యేలు ఉండగా, పెద్దాపురం నుంచి నిమ్మకాయల చినరాజప్పకు, మండపేట నుంచి వేగుళ్ల జోగేశ్వరరావుకు తిరిగి టికెట్ ఇచ్చారు. రాజమహేంద్రవరం సిటీలో ఆదిరెడ్డి కుటుంబం కోరిక మేరకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ స్థానంలో ఆమె భర్త ఆదిరెడ్డి వాసుకు చోటు కల్పించారు. గోరంట్లకు రూరల్ నుంచి సీటు కేటాయించాల్సి ఉంది. కానీ ఇక్కడ జనసేన ఇన్‌చార్జి కందుల దుర్గేష్ కూడా పట్టుబడుతున్నారు. 2019 ఎన్నికల్లో ఎక్కువ ఓట్లు తెచ్చుకున్నారు.ఇక్కడ త్రిముఖ పోటీలో విజయం సాధించిన గోరంట్ల బుచ్చయ్యచౌదరి 74,166 ఓట్లు తెచ్చుకోగా,వైసీపీ అభ్యర్థి ఆకుల వీర్రాజుకు 63,762 ఓట్లు, జనసేన అభ్యర్థి కందుల దుర్గేష్‌కు 42,685 ఓట్లు లభించాయి. దుర్గేష్ జనసేనలో కీలకనేతగా ఉన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడిగా ఆయన పార్టీని నడిపించారు. జనసేన పొలిటికల్ అఫైర్స్‌కమిటీ సభ్యుడిగా ఉన్నారు.దీంతో ఈ సీటు విషయంలో ఇద్దరు నేతలను ఎవరూ కాదనలేని పరిస్థితి ఏర్పడింది. సిట్టింగ్ ఎమ్మెల్యేకు సీటిస్తామని చంద్రబాబు గోరంట్లకు మాటివ్వగా, రూరల్ నుంచి జనసేన పోటీ చేస్తుందని, దుర్గేష్‌ను వదులుకోలేమని ఇటీవల రాజమహేంద్రవరంలో పవన్ కల్యాణ్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో ఈ సీటుకు పీటముడిపడింది. దీంతో తొలిజాబితాలో అభ్యర్థిని ప్రకటించలేని పరిస్థితి ఏర్పడింది. కానీ ఇవాళ చంద్రబాబు,పవన్ విలేకరుల సమావేశంలో తొలి అభ్యర్థుల ప్రకటన చేసిన తర్వాత వేదిక కింద చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ గోరంట్ల, దుర్గేష్ ఇద్దరికీ ఈ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇస్తామని చెప్పడం గమనార్హం.ఇద్దరిని పిలిచి మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని చెప్పడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఎవరిని ఎక్కడ నుంచి పోటీ చేయిస్తారనేది అధిష్ఠానం నోటి నుంచే రావాల్సి ఉంది.ఎమ్మెల్యే గోరంట్ల మాత్రం తనకు చంద్రబాబు హామీ ఇచ్చారని, రూరల్ నుంచే పోటీ చేస్తానని చెబుతున్నారు.కందుల దుర్గేష్‌కు పిలుపు రావడంతో విజయవాడ వెళ్లారు. దుర్గేష్‌కు రూరల్ ఇస్తే, గోరంట్లకు ఎక్కడ కేటాయిస్తారో మరి. లేక గోరంట్లకే ఈ సీటు కేటాయిస్తే దుర్గేష్‌కు నిడదవోలు సీటు కేటాయించే అవకాశం ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. అక్కడ టీడీపీ నుంచి మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, సీనియర్‌నేత కుందుల సత్యనారాయణ పోటీ పడుతున్నారు. మొత్తం ఈ వ్యవహారం పెద్ద పీటముడిగా బిగిసింది.



అనపర్తిలో తండ్రి నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి స్వీటు తినిపిస్తున్న తనయుడు

అడిషనల్ ఎస్పీ(క్రైమ్స్)గా

సర్కార్ బాధ్యతల స్వీకరణ



రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా క్రైమ్స్ విభాగం అడిషనల్ ఎస్పీగా టి.సర్కార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎస్పీ జగదీశ్‌ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఎన్నికల నేపథ్యంలో ఆయనకు ఎస్పీ పలు సూచనలు చేశారు. 1989 బ్యాచ్ ఎస్ఐ అయిన సర్కార్ విధుల్లో ప్రతిభతో అంచెలంచెలుగా ఎదిగి అడిషనల్ ఎస్పీ స్థాయికి ఎదిగారు. కర్నూలు అడిషనల్ ఎస్పీ(అడ్మిన్)గా విధులు నిర్వర్తిస్తూ పోలీస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. అక్కడి నుంచి జిల్లాకు బదిలీపై వచ్చారు. ఆయన మాట్లాడుతూ పూర్తి సమన్వయంలో నేరాల అదుపునకు కృషి చేస్తామని చెప్పారు. ప్రాపర్టీ నేరాలపై దృష్టి సారిస్తామన్నారు.ఇప్పటి వరకూ ఆ స్థానంలో పనిచేసిన జి.వెంకటేశ్వరరావు ఎన్నికల సంఘం నిర్దేశాల్లో భాగంగా బదిలీ అయిన సంగతి విదితమే.

మహర్దశ దిశగా రాజమహేంద్రవరం

రైల్వే స్టేషన్ తొలి అడుగు

రేపు ప్రధాని వర్చువల్‌గా శంకుస్థాపన

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): రాజమండ్రి రైల్వే స్టేషన్ మహర్దశ దిశగా తొలి అడుగు పడనుంది. అమృత్ భారత్ స్టేషన్ల స్కీంలో భాగంగా అధునాతన సదుపాయాలతో అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం రూ.214కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం దేశవ్యాప్తంగా ఎంపికైన స్టేషన్ల కోసం వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. వీటిలో రాజమండ్రి కూడా ఉంది. ప్రజలు కార్యక్రమాన్ని తిలకించడానికి వీలుగా రాజమండ్రి రైల్వే స్టేషన్‌లో స్క్రీన్లు తదితర ఏర్పాట్లను రైల్వే అధికారులు చేస్తున్నారు. ఉదయం 10.30 గంటల నుంచే వివిధ కార్యక్రమాలు ప్రారంభం కాగా 12.30గంటల సమయంలో ప్రధాని వర్చువల్ విధానంలో శంకుస్థాపన నిర్వహిస్తారు. అమృత్ భారత్‌లో భాగంగా అధునాతన సదుపాయాలతో అభివృద్ధి చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 554 స్టేషన్లలో రాజమండ్రి చోటు దక్కించుకోవడం తెలిసిందే. అమృత్ భారత్ స్టేషన్‌గా చేసే అభివృద్ధిలో భాగంగా ఇప్పుడు ఉన్న రైల్వే స్టేషను రూపు రేఖలను పూర్తిగా మార్చేస్తారు. అంతర్జాతీయ స్థాయిలో సదుపాయాలు కల్పిస్తారు. ఇటు గూడ్స్‌షెడ్ నుంచి అటు పదుబళ్ల మార్కెట్ వరకూ వివిధ కార్యాలయాలు, ప్రయాణికులకు మెరుగైన సదుపాయాల కోసం నిర్మాణాలు జరుగుతాయి. ఈ నేపథ్యంలో రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్ దశ దిశ మారనుంది. ఆరో ప్లాట్‌ఫాం నిర్మాణంపై ఎలాంటి సమాచారం లేదు.



బాధితుడి ఇంటి వద్ద పరిశీలిస్తున్న అధికారులు

పుల్లలపాడులో డెంగీ కేసు

నల్లజర్ల,ఫిబ్రవరి 24 : పుల్లలపాడు గ్రామంలో డెంగీ కేసు నమోదైనట్టు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి.ప్రసాద్ తెలిపారు.అంగన్‌వాడీ సమీపంలో నివాసం ఉంటున్న కొడగళ్ళ దుర్గారావు(40) ఈ నెల 16 తేదీన జ్వరం వచ్చిందని స్థానికంగా మందులు వాడినా తగ్గకపోవడంతో ఈ నెల 21వ తేదీన ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాడన్నారు.అక్కడ డెంగీ శాంపిల్ తీయడంతో 23వ తేదీన డెంగీ కేసుగా వెల్లడించినట్టు చెప్పారు.రోగి పరిస్థితి బాగానే ఉందన్నారు.శనివారం బాధితుడి ఇంటిని వైద్యుల బృందం పరిశీలించింది.కుటుంబ సభ్యులు ఏలూరులో ఉండడంతో ఇంటికి తాళాలు వేసి ఉన్నాయి.ఇంటి పరిసరాలను పరిశీలించారు.రాత్రి వేళ దోమలు నశించడానికి మందును ఫాగింగ్ మిషన్‌తో చేయిస్తున్నట్టు చెప్పారు.రక్షిత మంచి నీటిని క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు.అన్ని గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ తెల్లం గంగాధరరావు,జీ.వి.వి ప్రసాద్ పాల్గొన్నారు.

వివిధ అంశాలపై సీఎస్ సమీక్ష

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): వివిధ అంశాలకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ మాధవీలత, జేసీ తేజ్‌భరత్ తదితర అధికారులు పాల్గొన్నారు. గ్రూప్-2 ఏర్పాట్లు, రెవెన్యూ శాఖకు సంబంధించి మూడో దశ రీసర్వే, ఇనామ్, అసైన్డ్ భూముల ఫ్రీహోల్డ్, ఇంటి స్థలాల నమోదు, హౌసింగ్ నిర్మాణాలు, పంచాయతీ రాజ్ ఉపాధిహామీ, ప్రాధాన్య భవనాలు, ఆరోగ్యం వైద్యం తదితర అంశాలపై ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రూప్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ వివరించారు. ఉపాధిహామీ పథకం కింద 48లక్షల పని దినాలకుగాను 46లక్షల ఏడు వేల పని దినాలు సాధించామన్నారు. మార్చి నెలలో చేరుకోవాల్సిన లక్ష్యాల కోసం క్షేత్ర స్థాయిలో పనులు గుర్తించడం జరిగిందన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

తూర్పుగోదావరి

• రాజమహేంద్రవరం సిటీ/రూరల్ • రాజానగరం • అనపర్తి • కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

మాలలకు సముచిత స్థానం కల్పించాలి

మాల మహాసభ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంటు బొంతా శ్యాం



అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న దళిత నాయకులు

కొవ్వూరు, ఫిబ్రవరి 24: రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన మాలలకు అన్ని రాజకీయ పార్టీలు సముచిత స్థానం కల్పించాలని మాల మహాసభ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంటు బొంతా శ్యాం రవిప్రకాష్ డిమాండ్ చేశారు. కొవ్వూరులోని మెరకవీధి 4వ వార్డు అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. బొంతా శ్యాం మాట్లాడుతూ ఎస్సీల్లో అధిక జనాభా ఉన్న మాలలను రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగా పరిగణిస్తున్నాయని, రానున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ అధిక ప్రాధాన్యం కల్పించి, పార్టీ టిక్కెటు కేటాయిస్తుందో ఆ పార్టీ విజయానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో తరిపే బంగారయ్య, బొమ్మత్తుల భాస్కర్, యాలంగి మోషే ప్రశాంత్, బి.భానుప్రకాష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ-జనసేన సభను విజయవంతం చేయాలి

కొవ్వూరు, ఫిబ్రవరి 24: ఈ నెల 28న తాడేపల్లిగూడెంలో జరగనున్న టీడీపీ-జనసేన బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి అన్నారు. శనివారం రాజానగరంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు కేఎస్ జవహర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొన్నారు. పార్లమెంటు జోన్-2 కోఆర్డినేటర్ సుజయ కృష్ణరంగారావును కలిసి నియోజకవర్గ పరిస్థితులను, పార్టీ కార్యక్రమాల నిర్వహణను వివరించామన్నారు. ఈ నెల 28న జరిగే సభలో టీడీపీ-జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొనాలన్నారు.

కాపవరంలో ఇళ్ల పట్టాల పంపిణీ

కొవ్వూరు, ఫిబ్రవరి 24: మండలంలోని కాపవరంలో జగనన్న కాలనీ లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్ల పట్టాలను శనివారం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పంపిణీ చేశారు. అనంతరం పశివేదల గ్రామంలో ఇంటింటికీ పర్యటించారు. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తాంజనేయస్వామి ప్రత్యేక పూజలు



పెరవలి, ఫిబ్రవరి 24: భక్తాంజనేయస్వామి వార్షికోత్సవాల్లో భాగంగా శనివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా అన్నసమారాధన జరిపారు.

కానూరులో శ్రీకృష్ణ దేవరాయల విగ్రహావిష్కరణ

పెరవలి, ఫిబ్రవరి 24: శ్రీకృష్ణదేవరాయలు తన రాజ్యంలో మంచి పరిపాలన అందించి అందరికి ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే శ్రీనివాసరావు అన్నారు. కానూరులో శ్రీకృష్ణ దేవరాయల విగ్రహాన్ని ఆయన శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన పరిపాలనలో ఎంతోమంది కవులు, కళాకారులను పోషించారని, అటువంటి వారి గురించి పిల్లలకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, జడ్పీటీసీ కొమ్మిశెట్టి రామాంజని తదితర కాపు సంక్షేమ సంఘ నాయకులు పాల్గొన్నారు.

నిడదవోలులో కర్ణాటక మద్యం స్వాధీనం



నిడదవోలు, ఫిబ్రవరి 24: కర్ణాటక మద్యం కలిగి ఉన్న ఓ వ్యక్తిని రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ జి.శ్రీహరిబాబు వివరాల ప్రకారం.. నిడదవోలు రైల్వేస్టేషన్‌లో సాధారణ తనిఖీల్లో భాగంగా శనివారం ఉదయం శేషాద్రి ఎక్స్‌ప్రెస్ నుంచి దిగి వస్తున్న తాడేపల్లిగూడేనికి చెందిన ఎం.వీరవెంకట సత్యనారాయణ వద్ద కర్ణాటక మిల్టరీ క్యాంటీన్‌కు చెందిన వివిధ బ్రాండ్లకు సంబంధించి రూ.1,06,550 విలువైన 62 ఫుల్ బాటిల్స్ మద్యం స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు. తనిఖీల్లో ఏఎస్ఐ పిమూర్తి, ఎల్.చిరంజీవి పాల్గొన్నారన్నారు.

డంపింగ్ యార్డు ఏర్పాటుపై నిరసన



నిడదవోలులో ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

నిడదవోలు, ఫిబ్రవరి 24: బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వెనుక సంతమార్కెట్ ఖాళీ స్థలంలో డంపింగ్‌యార్డు ఏర్పాటు చేయడం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని సీపీఎం నాయకుడు, పట్టణ ప్రజల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జువ్వల రాంబాబు ఆరోపించారు. శనివారం నిడదవోలులోని మార్కెట్ యార్డు వద్ద డంపింగ్ యార్డును ఏర్పాటుపై నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు ప్రజలకు గోదావరి జలాలు అందించేందుకు ఈ ప్రాంతాన్ని ఉపయోగించేలా శంకుస్థాపన చేశారని, గోదావరి జలాలు ప్రజలకు అడుగంటిపోయాయని విమర్శించారు. ప్రస్తుతం అదే స్థలాన్ని డంపింగ్ యార్డుకు వినియోగించడం శోచనీయమన్నారు. డంపింగ్ యార్డును తొలగించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో పిట్టా డేవిడ్‌రాజు, టి.మోహన్, వి.పుల్లారావు, వి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ పాఠశాలకు స్టీల్‌ప్లేట్లు అందజేత

నిడదవోలు, ఫిబ్రవరి 24: నిడదవోలులో వాసవి వనితాక్లబ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక లాల్ బహదూర్ శాస్త్రి మున్సిపల్ పాఠశాలకు 50 స్టీల్‌ప్లేట్లు అందజేశారు. అనంతరరం కైలాసభూమి సమీపంలోని చర్ల సుశీల వృద్ధాశ్రమంలో మహిళలకు చీరలు, దుపట్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోట శివరామకృష్ణ, అధ్యక్షురాలు సింహాద్రి శిరీష, గొల్లపూడి గాయత్రి, జవ్వాది శిరీష, సభ్యులు పాల్గొన్నారు.

కొత్త మోటార్ల ఏర్పాటుకు చర్యలు

ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ అప్పారావు ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ అప్పారావు, చిత్రంలో ఏఈ సూర్యహాస్

తాళ్లపూడి, ఫిబ్రవరి 24: వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకుని కొత్త మోటార్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని డీఈ ఎస్.అప్పారావు తెలిపారు. శనివారం ఆంధ్రజ్యోతి పత్రికలో ప్రచురితమైన తాగునీటికి కటకట కథనానికి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పందించారు. సమగ్ర రక్షిత మంచినీటి సరఫరా కేంద్రాన్ని డీఈ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం పాడైన మోటార్ల స్థానే బాగుచేసిన మోటార్లు బిగిస్తున్నామని, శుద్ధి చేసిన గోదావరి నీరు యథావిధిగా సరఫరా అవుతుందని చెప్పారు. కార్యక్రమంలో డీఈ వెంట ఏఈ సూర్యహాస్ తదితరులున్నారు.

అర్ట్స్ కళాశాలలో సైన్స్ దినోత్సవం

రాజమహేంద్రవరం అర్బన్, ఫిబ్రవరి 24: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థులకు క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. రసాయనశాస్త్ర విభాగాధిపతి టి.శ్రీనివాసరావు సైన్స్ ప్రాముఖ్యతను వివరించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. పోటీలకు సీహెచ్ రజని సమన్వయకర్తగా వ్యవహరించగా, రసాయనశాస్త్ర అధ్యాపకులు వెంకట్రావు, శ్రీధర్, జేబి నిర్మల, జాకోట్, తేజస్విని, దుర్గా ప్రవీణ, శాంతకుమారి, పద్మజ, సత్యనారాయణ, మురళి, ప్రసాద్ పాల్గొన్నారు.

తెలుగు తమ్ముళ్ల సంబరాలు

» ఎమ్మెల్యే అభ్యర్థులను ఖరారు చేసిన టీడీపీ-జనసేన

» అనపర్తి నుంచి రామకృష్ణారెడ్డి, రాజమహేంద్రవరం సిటీ నుంచి ఆదిరెడ్డి వాసు, రాజానగరం నుంచి బత్తుల పేర్లు ఖరారు

» రెండు పార్టీల శ్రేణుల్లో ఎన్నికల జోష్

అనపర్తి, ఫిబ్రవరి 24: టీడీపీ-జనసేన తరపున ఎమ్మెల్యే అభ్యర్థులను ఆయా పార్టీల అధినేతలు చంద్రబాబు, పవన్‌కల్యాన్ ప్రకటించడంతో తెలుగు తమ్ముళ్లు శనివారం సంబరాలు జరుపుకున్నారు. అనపర్తి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాజమహేంద్రవరం నుంచి ఆదిరెడ్డి వాసు, రాజానగరం నుంచి బత్తుల బలరామకృష్ణ పేర్లును ఖరారు చేశారు. దీంతో అనపర్తి నియోజకవర్గంలోని తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. కుతుకులూరులో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న నల్లమిల్లి వద్దకు చేరుకున్న ఉమ్మడి శ్రేణులు అభినందనలతో ముంచెత్తారు. రామకృష్ణారెడ్డితో కేక్ కట్ చేయించి సంతోషాన్ని పంచుకున్నారు. భారీగా బాణసంచా కాల్చారు. యువత ప్రతినిధులు ఆయనను భుజాల పైకెత్తుకుని హర్షధ్వానాలు చేశారు. అనంతరం కుతుకులూరు చేరుకున్న నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రామకృష్ణారెడ్డితో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిరసపల్లి నాగేశ్వరరావు, సత్తి దేవదాసరెడ్డి, తమలంపూడి సుధాకరరెడ్డి, కర్రి వెంకటరామారెడ్డి, తేనెల శ్రీనివాస్, గొలుగూరి రామభాస్కరరెడ్డి, పులగం అచ్చిరెడ్డి, తమలంపూడి సూర్రెడ్డి, రావాడ నాగు తదితర నాయకులు పాల్గొన్నారు.

నెహ్రూతోనే నియోజకవర్గ అభివృద్ధి

గోకవరం, ఫిబ్రవరి 24: మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతోనే జగ్గంపేట నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని టీడీపీ నాయకులు అన్నారు. టీడీపీ-జనసేన జగ్గంపేట అభ్యర్థిగా జ్యోతుల నెహ్రూ పేరు ప్రకటించడంపై మండల కేంద్రమైన గోకవరంలో తెలుగు తమ్ముళ్ళు సంబరాలు జరుపుకున్నారు. ముందుగా రాజాసెంటర్ సమీపంలోని కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, మిఠాయిలు పంచిపెట్టారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఆశయాల మేరకు సైకో పాలనను తరిమి కొట్టేందుకు శాయశక్తులా పోరాడతామన్నారు. కార్యక్రమంలో మంగరౌతు రాము, పాలూరి బోస్, బత్తుల సత్తిబాబు, గాజింగం సత్తిబాబు, గునుపే భరత్, పులపర్తి బుజ్జి, చింతల రామకృష్ణ, మండిగ బాలాజీ పాల్గొన్నారు.



గోకవరంలో సంబరాలు జరుపుకుంటున్న టీడీపీ నాయకులు

రాజమహేంద్రవరంలో అంబరాన్నంటిన సంబరాలు



రాజమహేంద్రవరంలో ఆదిరెడ్డి వాసును భుజాలపై మోస్తున్న పార్టీ శ్రేణులు

రాజమహేంద్రవరం సిటీ, ఫిబ్రవరి 24: ఎన్నికల రణరంగంలో అవినీతిపై యుద్ధానికి తాను సిద్ధమని రాజమహేంద్రవరం సిటీ టీడీపీ అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు.టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌లు సంయుక్తంగా శనివారం రాజమహేంద్రవరం సిటీ అభ్యర్థిగా ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేరు ప్రకటించారు. ఈ నేపథ్యంలో నగరంలో టీడీపీ శ్రేణులు సంబరాలు అంబరాన్నంటాయి. తిలక్ రోడ్డులోని పార్టీ కార్యాలయానికి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు చేరుకుని బాణసంచా కాల్చారు. వాసును యువత భుజాలపై ఎత్తుకుని రాజమండ్రి గడ్డ.. ఆదిరెడ్డి అడ్డా, కమీషన్ స్టార్‌పై గెలుపు ఆదిరెడ్డిదే, చంద్రబాబు సీఎం కావడం ఖాయమంటూ నినాదాలు చేశారు. కేక్ కట్ చేయించి వేడుక నిర్వహించారు. అనంతరం అక్కడకు చేరుకున్న మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ఆనందం వ్యక్తం చేసి కుమారుడు వాసుకు కేక్ తినిపించారు. వాసును టీడీపీ ఎస్సీసెల్ నగర అధ్యక్షుడు చావల చిన్నరాజు, మాజీ కార్పొరేటర్లు కడలి రామకృష్ణ, మొకమాటి సత్యనారాయణ, రఫీక్ రాజా, బొమ్మనమైన శ్రీనివాస్, నాయకులు అగురు ధనరాజు, దాస్యం ప్రసాద్, మాలే విజయలక్ష్మి, మీసాల నాగమణి, నగర అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ, కప్పల వెలుగుకుమారి, కాసేటి కృపామణి, ద్వారా పార్వతిసుందరి, జీవీపీ సత్యరమణి, కూరాకుల తులసీ అభినందించారు.

అత్యధిక మెజార్టీతో గెలుపొందుతాం: బత్తుల



అనపర్తి: కుతుకులూరులో నల్లమిల్లిని భుజాలపై మోస్తున్న యువత

కోరుకొండ, ఫిబ్రవరి24: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాజానగరం నియోజకవర్గం నుంచి ప్రత్యర్థి వైసీపీకి డిపాజిట్లు సైతం గల్లంతయ్యే విధంగా అత్యధిక మెజార్టీతో గెలుపొందుతామని జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. టీడీపీ, జనసేన అధినేతలు రాజానగరం నియోజకవర్గ అభ్యర్థిని ప్రకటించిన అనంతరం కోరుకొండ జనసేన పార్టీ కార్యాలయం కోలాహలంగా నిండిపోయింది. జనసైనికులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ తనకు టిక్కెట్ లభించడం జనసేన పార్టీలో సామాన్యుడునికి లభించిన అరుదైన గౌరవం అన్నారు. జనసేన పార్టీలోకి వచ్చిన క్షణం నుంచి ఇప్పటి వరకు తాను, తన భార్య వెంకటలక్ష్మి, ఇద్దరు కుమార్తెలు, అల్లుడు పార్టీ కోసం అహర్నిశలు కష్టబడ్డామన్నారు. తమ కష్టాన్ని పవన్‌కల్యాణ్‌గుర్తించారన్నారు. జనసేన, టీడీపీ నాయకుల కార్యకర్తల సమిష్టి కృషితో అందరిని కలుపుకుని ముందుకు వెళతామన్నారు.

బత్తులకు భారీ మెజార్టీకి కృషిచేద్దాం: బీవీఆర్

జనసేన-టీడీపీ అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ విజయానికి ఉమ్మడి కార్యాచరణతో భారీ మెజార్టీ కోసం సమిష్టి కృషి చేద్దామని టీడీపీ ఇన్‌చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. ఈ మేరకు శనివారం టీడీపీ కార్యాలయంలో బత్తులను ఆయన సత్కరించి అభినందనలు తెలిపారు. రాజానగరంలో ఒక్క టీడీపీ ఓటు కూడా పక్కకు వెళ్ళకుండా చూసే బాధ్యత తనదన్నారు. ఈ సందర్భంలో బత్తుల బలరామకృష్ణ.. కోరుకొండ టీడీపీ కార్యాలయంలో బొడ్డు వెంకటరమణచౌదరిని, ఇతర టీడీపీ సీనియర్ నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంలో బలరామకృష్ణ, వెంకటలక్ష్మి దంపతులు వెంకటరమణచౌదరిని సత్కరించారు. సమావేశంలో టీడీపీ నాయకులు కంటే నాగ కేశవరావు, రింగల శ్రీనివాస్, అడపా వీరబాబు, గాదరాడ సర్పంచ్ దూది కాంతారావు, కందుల నాయుడు తదితరులు పాల్గొన్నారు.



కోరుకొండలో బీవీఆర్ చౌదరిని సత్కరిస్తున్న బత్తుల దంపతులు

సుందరేశ్వరస్వామి ఆలయంలో పూజలు



మట్టిగాజులతో బాలాత్రిపుర సుందరీ అలంకరణ

కొవ్వూరు, ఫిబ్రవరి 24: కొవ్వూరు గోష్పాదక్షేత్రంలో శ్రీ బాలాత్రిపుర సుందరీ సమేత సుందరేశ్వరస్వామి ఆలయంలో మాఘ పౌర్ణమి సందర్భంగా శనివారం అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారిని మట్టిగాజులతో అలంకరించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక కుంకుమ పూజలు చేశారు. అనంతరం దేవతామూర్తులను విశేష అలంకరించారు.

నిడదవోలు: మండలం మునిపల్లిలో లక్ష్మీనారాయణస్వామికి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయార్చకులు రామకృష్ణమాచార్యులు, రాధాకృష్ణమాచార్యులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

దేవరపల్లి: దేవరపల్లిలో జగద్గురువు ఆదిశంకరాచార్య జ్ఞాన మందిరంలో మహాలక్ష్మీ హోమం నిర్వహించారు. వేదపండితులు శంకరాచార్యులకు వివిధ అభిషేకాలు, పూజలు చేశారు. సౌందర్యలహరి పారాయణ కమిటీ సభ్యులు పారాయణ నిర్వహించారు. హోమం కార్యక్రమంలో వెంకట్రావు, వెంకటరత్నం దంపతులు పీటల మీద కూర్చుని మహాలక్ష్మీహోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సీహెచ్ వీరవెంకట హరినాథ్, తోట సత్యనారాయణ, నారాయణ విశ్వేశ్వరరావు, సీహెచ్ సత్యనారాయణ, విప్పభట్ల రామారావు, తదితరులు పాల్గొన్నారు.



దేవరపల్లిలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

ఎస్ఆర్‌కే చైర్మన్ బాబు మృతి



నల్లజర్ల, ఫిబ్రవరి 24: నల్లజర్ల ఎస్ఆర్‌కే చైర్మన్ కంఠమణి నారాయణ ప్రసాద్(బాబు)శనివారం మృతి చెందినట్టు కళాశాల యాజమాన్యం తెలిపింది. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన బాబు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం మృతి చెందారు. బాబు అనంతపల్లి వేణులింగేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా, టీడీపీ సీనియర్ నాయకుడిగా సేవలందించారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. ఆయన మృతితో అనంతపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి. బాబు మృతికి చింతిస్తూ ఎస్ఆర్‌కే కళాశాలకు మూడు రోజులు సంతాప దినాలుగా ప్రకటించారు.

పోతవరం వాసికి భారత్ సన్మాన్ నిధి పురస్కార్



నల్లజర్ల, ఫిబ్రవరి 24: మండలంలోని పోతవరం గ్రామానికి చెందిన డాక్టర్ కొల్లి వెంకటేశ్వరరావు కర్ణాటక రాష్ట్రంలో హాసన్‌లో మల్నాడు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయనకు ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం నెల 23న భారత్ సన్మాన్ నిధి పురస్కార్-2024 అవార్డును ప్రకటించింది. ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ శ్రీరామ్‌నివాస్ గోయల్ చేతులమీదుగా రిసెర్చ్ స్కాలర్ ఆఫ్ ది ఇయర్‌గా ప్రశంసాపత్రం, మెడల్ తీసుకున్నారు. ఈ సందర్భంగా పోతవరం కొత్తపేటలో యువకులు ఆనందం వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచారు.

బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుడిగా నాగేంద్ర



కొవ్వూరు, ఫిబ్రవరి 24: కొవ్వూరుకు చెందిన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిక్కి నాగేంద్ర బీజేపీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. శనివారం విజయవాడలో జరిగిన పార్టీ సమావేశంలో రాష్ట్రాధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఎన్నికల నిర్వహణ కమిటీని నియమించారు. ఈ కమిటీలో తనకు పోలింగ్‌బూత్ మేనేజ్‌మెంటు వ్యవస్థను అప్పగించారని, ఈ బాధ్యతను విజయవంతంగా నిర్వహిస్తానని నాగేంద్ర అన్నారు.

పెద్దేవంలో నేత్ర దానం

తాళ్లపూడి, ఫిబ్రవరి 24: మండలంలోని పెద్దేవం గ్రామానికి చెందిన జమ్ముల సూర్యారావు నేత్రాలను దానం చేశారు. సూర్యారావు శనివారం మృతి చెందడంతో ఆయన నేత్రాలను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు.. మద్దుకూరి శ్రీనివాస్ ద్వారా ముందుకొచ్చారు. దీంతో నిడదవోలు రాజేశ్వరి రామకృష్ణన్ లైన్స్ కంటి ఆసుపత్రి వైద్యులు సూర్యారావు కార్నియాలను సేకరించి హైదరాబాదులోని ఎల్‌వీ ప్రసాద్ ఆసుపత్రికి తరలించారు.

ఈదమ్మతల్లి గ్రామోత్సవం

చాగల్లు, ఫిబ్రవరి 24: చాగల్లులో రజకుల దేవత ఈదమ్మ ఉత్సవాలు వేడుకగా జరుగుతున్నాయి. శనివారం అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక వాహనంలో ఉంచి బ్యాండు మేళాలు, గరగ నృత్యాలు, బాణసంచా కాల్పుల నడుమ ఘనంగా ఊరేగించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మహిళల చట్టాలపై అవగాహన అవసరం

న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయవాదులు లక్ష్మి, చంద్రశేఖర్



సదస్సులో ప్రసంగిస్తున్న న్యాయవాది లక్ష్మి

గోపాలపురం, ఫిబ్రవరి 24: మహిళలు చట్టాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని న్యాయవాది పీపీపీ లక్ష్మి, కె.చంద్రశేఖర్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో వీవోఏలకు మహిళల హక్కులు, చట్టాలపై శనివారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో వారు ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివాహాల సమయంలో రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. రెండో పెళ్లి బారిన పడిన మహిళలు మోసపోకుండా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఉపయోగపడుతుందన్నారు. వరకట్నం ఇవ్వమే కాదు, తీసుకోవడమూ నేరమేనని, వరకట్నం అడిగే వారిపై సర్పంచ్, తహశీల్దార్‌కు ముందుగా తెలియజేయాలన్నారు. వాస్తవ జీవితంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు వరకట్నం, గృహహింస, మానసిక వేధింపులకు గురైన వారు తగిన న్యాయం కోసం మండల లీగల్ సెల్ సర్వీసు కమిటీ ద్వారా ఉచిత న్యాయ సేవలు పొందాలన్నారు. భర్త చేతిలో మోసపోయి నిరాదరణ గురైన మహిళలు, వృద్ధాప్యంలో పిల్లల నుంచి నిరాదరణ గురైన తల్లిదండ్రులు భరణం పొందేందుకు అర్హులన్నారు. మార్చి 2న కొవ్వూరు కోర్టులో జరిగే మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పీఎంపీజే రత్నకిషోర్, వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు, సీసీలు మహిళలు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీనారాయణుల శాంతి కల్యాణం

తాళ్లపూడి, ఫిబ్రవరి 24: తాళ్లపూడి మదనగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలోని రాజ్యలక్ష్మీ ఆలయంలో మాఘమాసం పౌర్ణమి సందర్భంగా శనివారం శ్రీలక్ష్మీనారాయణుల శాంతికల్యాణం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగింది. ఆవంకాయల బహద్దూర్, గోకవరపు కిషన్ దంపతులతో అర్చకులు పూజలు నిర్వహింపజేశారు. కల్యాణంలో ఆర్యవైశ్య ప్రముఖులు, మహిళలు పాల్గొన్నారు. అనంతరం అన్నసమారాధన జరిపారు.

ట్రక్కు ఆపరేటర్‌ను గాయపరిచిన ఇద్దరిపై కేసు

కొవ్వూరు, ఫిబ్రవరి 24: మినీ ట్రక్కు ఆపరేటర్‌ను కొట్టి గాయపర్చి, అతని భార్య పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు హెడ్‌కానిస్టేబుల్ ఆర్.సత్యనారాయణ తెలిపారు. కొవ్వూరుకు చెందిన కోరాడ రాంబాబు మినీట్రక్కు ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. రోజూ మాదిరిగా శనివారం ఆర్టీసీ గ్యారేజ్ పక్కనున్న మినీట్రక్కు ఆటో స్టాండ్‌లో ఉదయం ట్రక్కును శుభ్రం చేసుకుంటుండగా క్రిస్టియన్‌పేటకు చెందిన బాజింకి శివశంకర్, సగరపు నాగరాజు మద్యం సీసాలతో వచ్చి రాంబాబు చెంపపై కొట్టి ట్రక్కు క్యాబిన్ ఓపెన్‌చేసి మద్యం తాగారు. ఇంతలో రాంబాబుకు భార్య హరిత టిఫిన్ తీసుకొచ్చింది. ఆమెను మందులో నీళ్ల అయిపోయాయి తీసుకురమ్మనగా తీసుకురానని చెప్పడంతో అసభ్యకరంగా ప్రవర్తించారు. అడ్డువచ్చిన రాంబాబును కొట్టి గాయపర్చారు. చికిత్స నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వాసుపత్రిలో చేరిన రాంబాబు అందించిన ఫిర్యాదుపై కేసునమోదు చేసినట్టు హెచ్‌సీ సత్యనారాయణ తెలిపారు.

సమిశ్రగూడెంలో చోరీ

నిడదవోలు, ఫిబ్రవరి 24: మండలంలోని సమిశ్రగూడెం గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు జానీ కొద్దిరోజులుగా హైద్రాబాద్‌లోని తన కుమారుని వద్దకు వెళ్ళి ఉన్నారు. తిరిగి శనివారం ఇంటికి వచ్చే సరికి ఇంటిలోపల బీరు వాను పగలగొట్టి నగదు వెండి, పట్టు చీరలు తదితర సామాన్లు దొంగలు దోచు కుపోయినట్టు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సంఘటనా స్థలాన్ని ఎస్ఐ రమేష్ పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

ధ్రువీకరణ పత్రాల జారీలో ఇబ్బంది కలిగించొద్దు

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత



రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): వివిధ ధ్రువీకరణ పత్రాల జారీలో ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ(డీఎల్ఎస్ఏ) చైర్పర్సన్ గంధం సునీత ఆదేశించారు. ఈ మేరకు 'ధ్రువీకరణ పత్రాల జారీ'పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీజే సునీత మాట్లా డుతూ ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశానుసారం ప్రభుత్వాధికా రులు, ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడంలో భాగంగా జనన, మరణ, వివాహ, ఆదాయ, కుల తదితర ధ్రువీకరణ పత్రాల ప్రాముఖ్యతను వివరిస్తున్నామన్నారు. ధ్రువీకరణపత్రాలు లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. ఈ విషయంలో ఎలాంటి న్యాయ సహాయం అవసరమైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించాలని సూచించారు. జనన, మరణాల నమోదు చట్టం-1969, ఆంధ్రప్రదేశ్ జనన మరణ నిబంధనల నమోదు చట్టం-1999పై రెండో అదనపు సీనియర్ సివిల్ జడ్జి బి.పద్మ అవగాహన కల్పించారు. జనన, మరణ, వివాహ నమోదు ప్రక్రియను ఎంహెచ్‌వో డాక్టర్ ఏ.వినూత్న, సబ్ రిస్ట్రార్ కె.కమల్యప్రియ తెలిపారు. అనంతరం పారా లీగల్ వలంటీర్లకు శిక్షణా కార్యక్రమం జరిగింది. అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ విలియం కేరి మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం, లీగల్ సర్వీసులు ప్రజలకు చేరువ కావడంలో పారాలీగల్ వాలంటీర్ల పాత్రను వివరించారు. కార్యక్రమంలో మునిసిపల్, పంచాయతీ, రిజిస్ట్రేషన్ల శాఖల అధికారులు, డ్వాక్రా మహిళలు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

శెట్టిబలిజలను గౌడలుగా ఉచ్చరించొద్దు

● మమ్మల్ని 1922లో శెట్టిబలిజలుగా గుర్తించారు

● శెట్టిబలిజ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సోనబోయిన

రాజమహేంద్రవరం సిటీ, ఫిబ్రవరి 24: కొన్ని ప్రసార మాధ్యమాలు కావాలనే శెట్టిబలిజలను గౌడగా ఉచ్చరిస్తున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని శెట్టిబలిజ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోనబోయిన రామారావు అన్నారు. రాజమహేంద్రవరం తిలక్‌రోడ్డులోని సంఘం కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 1922లో శెట్టిబలిజ పితామహుడు దొమ్మేటి వెంకటరెడ్డి తమ కులానికి శెట్టిబలిజగా గుర్తింపు తెచ్చారని చెప్పారు. అటుపై కుడుపూడి సూర్యనారాయణరావు రిజిస్ట్రేషన్ చేయించారని చెప్పారు. శెట్టిబలిజలను గౌడలుగా ఉచ్చరించి ప్రసార మాధ్యమాల్లో చూపించడాన్ని తప్పుపట్టారు. సమావేశంలో సంఘం నాయకులు గుత్తుల సుబ్రహ్మణ్యం, బత్తిన ఏడుకొండలు, బత్తిన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శేషవాహనంపై అనంత పద్మనాభుడి గ్రామోత్సవం

కోరుకొండ, ఫిబ్రవరి 24: లక్ష్మీనరసింహస్వామి అధ్యయనోత్సవాల్లో భాగంగా ఏదో రోజు శనివారం రాత్రి శ్రీ భూ సమేత అనంత పద్మనాభస్వామికి శేష వాహనంపై గ్రామోత్సవం చేశారు. మేళతాళాలు, మంగళవాయిద్యాలు, మంత్రోచ్ఛరణల మధ్య స్వామి గ్రామోత్సవం కన్నుల పండువగా జరిగింది. నరసన్న స్వామి అధ్యయనోత్సవాలు చివరిరోజు కొండపైన స్వామి వారికి ఉదయం సాయంత్రం ప్రత్యేక సేవాకాలం, తీర్థ బింది, ద్రవిడ ప్రబంధ పారాయణ జరిగాయి. కార్యక్రమంలో పరాసర లక్ష్మీనరసింహ భట్టర్, పరాసర రంగరాజభట్టర్, పరాసర రఘునాథ భట్టర్, అనువంశిక అర్చక, అధ్యాపక స్వాములు పాల్గొన్నారు.

సినిమా గైడ్

కొవ్వూరు	
యువరాజ్‌మాల్ వై.స్క్రీన్ 1	సిద్ధార్థరాయ్
వై.స్క్రీన్2	ఈగల్
దేవిశ్రీ(గాయత్రి)	హనుమాన్
అనన్య	ఊరి పేరు భైరవ కోన
నిడదవోలు	
వీ మ్యాక్స్	ఊరి పేరు భైరవ కోన
రాధాకృష్ణ	సిద్ధార్థరాయ్
శ్రీగణపతి	వ్యూహం
దేవరపల్లి	
శ్రీరామ్ సినీ మ్యాక్స్	గుంటూరు కారం
శ్రీరామ్ సినీ మ్యాక్స్	గుంటూరు కారం
నల్లజర్ల	
శ్రీలక్ష్మి మల్టీప్లెక్స్	సలార్
శ్రీనివాస	సలార్